తెలుగు

# సరళ భారతి

## ఆరవ తరగతి



Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in

# భారత సంవిధానము

## పార్ట్ – IV A

# ప్రాథమిక బాధ్యతలు

**51 ఎ) ప్రాథమిక బాధ్యతలు**

**ప్రతి పౌరుడు ఈ క్రింది బాధ్యతలను మనసారా స్వీకరించి బాధ్యతాయుతంగా ప్రవర్తించవలెను.**

ఎ) రాజ్యాంగ శాసనబద్ధుడై యుండుట. శాసనమందలి ఆశయములనూ, శాసనం స్థాపించే సంస్థలనూ, జాతీయ పతకాన్ని, జాతీయ గీతాన్ని అంకితభావంతో గౌరవించుట.

బి) స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో అన్ని రంగాలలో వ్యవహరించుట.

సి) దేశ సార్వభౌమత్వాన్ని, సమన్వయతనూ, సమగ్రతను రక్షించుట.

డి) దేశరక్షణలో అనుక్షణం సంసిద్ధుడై ఉండుట.

ఇ) ప్రజాజీవనంలో అన్యోన్యతనూ, భ్రాతృభావాన్ని పోషించుట, మత, భాష ప్రాంతీయతత్త్వాలకు వర్గవైరుధ్యములకు అతీతముగా ఉండుట. స్త్రీలను అగౌరవపరచే ఆచారములను విడనాడుట.

ఎఫ్) అమూల్యమైన భారతీయ చారిత్రక సంపదనూ, సుసంపన్న సంస్కృతినీ పరిరక్షించుట.

జి) పర్యావరణాన్ని అడవులను, కొలనులనూ, నదులనూ రక్షించుట, అభివృద్ధి పరచుట, మృగరక్షణ జలజంతు జీవరాసులపై కరుణార్ద్రత.

హెచ్) శాస్త్రీయ మరియు మానవతా దృక్పథాలను అలవరచుకొనుట, జిజ్ఞాసను పెంపొందించు కొనుట, సంస్కరణ తత్వమును పెంపొందించుట.

ఐ) హింసను విడనాడుట, ప్రజల ఆస్తుల విధ్వంసం చర్యలను నిరోధించుట.

జె) వ్యక్తిత్వ శక్తి సామర్థ్యాల ఔన్నత్యాన్ని పెంపొందించుకొనుట ద్వారా మరియూ సమిష్టి కృషి ద్వారా అన్ని రంగాలలో గణనీయమైన స్థాయిని చేరుటకొరకు, శిఖరాగ్ర సాధనకొరకు నిరంతరం కృషి సల్పుట.

కె) రక్షకులు లేదా సంరక్షకులుగా ఉన్నవారందరూ ఆరు నుంచి 14 సంవత్సరముల లోపల పసివారికి విద్యాభ్యాసము చేయు అవకాశమును కల్పించవలెను.

Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in

ప్రథమ ప్రచురణ : 2016
పునర్ముద్రణ : 2022

© మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-411004

ఈ పుస్తకమునకు సంబంధించిన సర్వహక్కులు మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థవి. మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ సంచాలకుల లిఖితపూర్వక అనుమతి లేనిదే ఈ పుస్తకమునందలి ఏ భాగమును ఉటంకించుట లేదా పునర్ముద్రించుట చేయరాదు.

**ముఖ్య సమన్వయకులు :**
శ్రీమతి ప్రాచీ రవీంద్ర సాఠే

**తెలుగు భాషా సమితి :**
శ్రీమతి భమిడిపాటి శారద- అధ్యక్షులు
శ్రీమతి టి. సుశీల- సభ్యులు
శ్రీమతి ఎమ్. విద్యా బెనర్జీ- సభ్యులు
శ్రీమతి కె. అనూరాధ- సభ్యులు
శ్రీ భూమనపల్లి విజయభాస్కర్‌రెడ్డి- సభ్యులు
డా॥ శ్రీమతి తులసీభారత్, సభ్య కార్యదర్శి

**తెలుగు భాషా అధ్యయన మండలి:**
శ్రీమతి వి. రాజేశ్వరి,
శ్రీ కె.వై. కొండన్న

**ప్రధాన సంయోజకులు:**
డా॥ శ్రీమతి తులసీభారత్,
విశేషాధికారిణి- తెలుగు,
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె.

**ప్రకాశకులు :**
శ్రీ. వివేక్ ఉత్తం గోసావి- నియంత్రకులు
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, ప్రభాదేవి, ముంబయి-25.

**నిర్మితి :**
శ్రీ. సచ్చితానంద అఫ్లే- ముఖ్య నిర్మితి అధికారి
శ్రీ. సందీప్ అజ్‌గావ్‌కర్- నిర్మితి అధికారి

**ముఖచిత్రం, చిత్రములు :**
శ్రీ. కిషోర్. గిరిధారి

**అక్షరకూర్పు :**
క్వింటెక్స్, ముంబయి

**కాగితము :** 70 జి.యస్.ఎమ్ క్రీమ్‌వోవ్

**ముద్రణాదేశము :** N/PB/2022-23/

**ముద్రణ :**

## ప్రస్తావన

'బాలల ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం-2009' మరియు 'జాతీయ విద్యాప్రణాళిక చట్రం- 2005' దృష్టియందుంచుకొని మహారాష్ట్ర రాష్ట్రంలో 'ప్రాథమిక విద్యాప్రణాళిక-2012' తయారు చేయబడినది. ఈ ప్రభుత్వామోదిత విద్యా ప్రణాళిక ప్రకారం ఇంగ్లీషు మాధ్యమములో సంయుక్త భాషగా హిందీతోబాటు ఐచ్ఛికంగా (50 మార్కులకు) తెలుగు నభ్యసింపగోరు విద్యార్థుల కొరకు సంయుక్త భాష పాఠ్యప్రణాళిక రూపొందింపబడినది. ఈ పాఠ్యప్రణాళిక ఆధారంగా 5 నుండి 8 తరగతుల నూతన తెలుగు సరళభారతి పాఠ్యపుస్తకములను క్రమంగా 2015-16 విద్యా సంవత్సరం నుండి వెలువరించు కార్యక్రమమును పాఠ్యపుస్తక సంస్థ చేపట్టినది. ఇందులో భాగంగా ప్రస్తుతం ఈ **6వ తరగతి 'సరళభారతి'** పాఠ్యపుస్తకమును మీకందించుచున్నందులకు మిక్కిలి ఆనందించుచున్నాము.

ఇంగ్లీషు మాధ్యమము ద్వారా విద్యనభ్యసించు విద్యార్థులు తమ మాతృభాషను అవగాహన చేసికొనుట, చక్కగా మాట్లాడుట, చదువుట, రాయుట వంటి ప్రాథమిక భాషానైపుణ్యాలను పొంది నిత్యజీవితంలో తమ మాతృభాషను ఉపయోగించుకొనుటకు అనువుగా ఈ పాఠ్యపుస్తకము తయారు చేయబడినది.

తెలుగు, మరాఠీ భాషీయుల ఆచార-వ్యవహారములు, సంస్కృతి-సంప్రదాయములు, ఆట-పాటలు మొదలగు వాటిలో అనేక సామ్యములున్నవి. ఈ పుస్తకము మహారాష్ట్రములో తెలుగు భాషను అభ్యసించు విద్యార్థుల కొరకు తయారు చేయబడినది. కావున ఈ రెండు సంస్కృతుల మేళవింపుగా దసరా నవరాత్రుల సందర్భంగా ఆడే బతుకమ్మ, భోండలాలు పాఠ్యపుస్తకపు ముఖచిత్ర, మలిచిత్రములుగా చిత్రించబడినవి.

ఈ పాఠ్యపుస్తకం దోషరహితంగా, ప్రామాణికంగా ఉండుట కొరకు మహారాష్ట్రలోని అన్ని ప్రాంతాల తెలుగు ఉపాధ్యాయులు, విద్యా నిపుణులు, విషయ నిపుణులచేత సమీక్షింపబడినది. వారి సూచనలు, అభిప్రాయాలను పరిశీలించి తగిన సవరణలుగావించి తెలుగు భాషా సమితి, అధ్యయన మండలి ఈ పాఠ్యపుస్తకానికి తుది స్వరూపమునిచ్చిరి. పాఠ్యపుస్తక సంస్థ, తెలుగు భాషా సమితి, అధ్యయన మండలి మరియు చిత్రకారుల కృషి ఫలితంగా ఈ పుస్తకం రూపొందినది. వీరందరికి మరియు సమీక్షకులకు సంస్థ తరపున మనఃపూర్వక కృతజ్ఞతలు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఈ పుస్తకమును ఆదరిస్తారని ఆశిస్తున్నాము.

(డా॥ సునిల్ మగర్)
సంచాలకులు
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి
మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-4

స్థలం : పుణె
తేది : 9 మే 2016
అక్షయ తృతీయ



Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in

మంజూరు క్రమసంఖ్య: మరాశై సంప్రప/అవివి/శిప్ర 2015–16/1673 తేదీ: 06.4.2016


మీ స్మార్ట్‌ఫోన్‌తో DIKSHA APP నుపయోగించి పాఠ్యపుస్తకంలో మొదటి పుటలోని QR CODE ను స్కాన్ చేసిన డిజిటల్ పాఠ్యపుస్తకం మరియు ప్రతి పాఠంలోని QR CODE ను స్కాన్ చేసిన ఆ పాఠానికి సంబంధించిన అధ్యయన–అధ్యాపనలకు ఉపయుక్తమగు దృక్–శ్రావ్య సాహిత్యం లభిస్తుంది.

YBDR97

## తెలుగు

# సరళ భారతి

## ఆరవ తరగతి




మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె - 411 004.



Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in

# భారత సంవిధానము

## ప్రస్తావన

**భారతదేశ ప్రజలమగు మేము**, భారతదేశమును **సార్వభౌమ్య**
**సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణరాజ్యముగ**
నెలకొల్పుటకు మరియు అందలి పౌరులెల్లరకు
సామాజిక, ఆర్థిక, రాజకీయ **న్యాయమును**,
భావము, భావప్రకటన, విశ్వాసము,
ధర్మము, ఆరాధన -- వీటి **స్వాతంత్ర్యమును**,
అంతస్తులోను, అవకాశములోను **సమానత్వమును**
చేకూర్చుటకు; మరియు వారందరిలో
వ్యక్తి గౌరవమును, జాత్యైక్యతను,
అఖండతను తప్పక ఒనగూర్చు **సౌభ్రాత్రమును**,
పెంపొందించుటకు; సత్యనిష్ఠా పూర్వకముగ తీర్మానించుకొని,
ఈ 1949వ సంవత్సరము నవంబరు ఇరువది యారవ
దినమున **మా సంవిధాన సభయందు ఇందుమూలముగ,**
**ఈ సంవిధానమును అంగీకరించి, అధిశాసనము చేసి**
**మాకు మేము ఇచ్చుకొన్నవారమైతిమి.**

Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in

## జాతీయ గీతము

జనగణమన – అధినాయక జయ హే
భారత – భాగ్యవిధాతా
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కల, బంగ,
వింధ్య, హిమాచల, యమునా, గంగా,
ఉచ్ఛల జలధితరంగ,
తవ శుభ నామే జాగే, తవ శుభ ఆశిస మాగే,
గాహే తవ జయగాథా,
జనగణ మంగలదాయక జయ హే,
భారత – భాగ్యవిధాతా
జయ హే, జయ హే, జయ హే,
జయ జయ జయ, జయ హే

## ప్రతిజ్ఞ

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరు నా సహోదరులు.

నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషిచేస్తాను.

నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడచుకొంటాను.

నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in

# విషయ సూచిక


| క్రమ సంఖ్య | పాఠం పేరు | కవి/రచయిత | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | భారతీయత | – శ్రీ బెలగాం భీమేశ్వరరావు | 1 |
| 2. | దయాగుణం | – శ్రీ డి. కె. చదువుల బాబు | 4 |
| 3. | లేఖ | | 8 |
| 4. | నెలలు–ఋతువులు | – శ్రీ నేమాని భారతీ రత్నాకర | 10 |
| 5. | భోజరాజు | – శ్రీమతి పి. రాధా చలపతి | 15 |
| 6. | అల్లికపిట్ట | – శ్రీ దొడ్డి రామ్మూర్తి | 18 |
| 7. | తమాషా కథ | | 20 |
| 8. | చెప్పుకోండి చూద్దాం! | – డా॥ వడ్డేపల్లి కృష్ణ | 22 |
| 9. | దీపావళి | | 24 |
| 10. | చీమ–పావురం | – కీ.శే. గిడుగు రాజేశ్వరరావు | 27 |
| 11. | వొంకాయంత వొజ్రం | – శ్రీ పెండెం జగదీశ్వర్ | 30 |
| 12. | శతక పద్యాలు | – వేమన, బద్దెన | 31 |
| 13. | అరటి పండేం తక్కువ? | – జన విజ్ఞాన వేదిక | 34 |
| 14. | భీముడు–బకాసురుడు | | 37 |


***సూచన:** ఈ పాఠ్యపుస్తకంలోని కొన్ని పాఠాల రచయితల/కవుల/కాపీరైట్ హక్కుదారుల వివరములు లభ్యం కాలేదు. వాటికై ప్రయత్నములు కొనసాగుచున్నవి. వివరములు, చిరునామ తెలిసినచో "తెలుగు సెక్షన్, మహారాష్ట్ర స్టేట్ టెక్స్ట్ బుక్ బ్యూరో, బాలభారతి, సేనాపతి బాపట్ రోడ్, పుణె, మహారాష్ట్ర"కు తెలియజేయమనవి.



Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in

# 1 భారతీయత

**నేపథ్యం:** మన జాతీయ గీతం, వందేమాతరం, సారే జహా సే అచ్ఛా మొదలగు దేశ భక్తి గేయాలు- వాటి రచయితల పేర్ల పట్టికను అంతర్జాలం సహాయంతో తయారు చేయండి. భారతీయతను గురించి ఈ పాఠంలో తెలుసుకుందాం.



జనగణమనయని పాడండీ..!
జాతి గౌరవము నిలుపండీ..!
సుజలాం సుఫలాం పలుకండీ..!
పాడి పంటలను పెంచండీ..!

సారే జహాసే పాడండీ..!
సహనశీలురుగా మారండీ..!
గాంధీ బోధలు చదవండీ..!
శాంతి మార్గమున నడవండీ..!

జెండా ఊంఛా పాడండీ..!
జెండాకండగ ఉండండీ..!
వివిధ భాషలు నేర్వండీ..!
భారతీయతను చాటండీ..!

"దేశమును ప్రేమించుమన్నా!"



Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in

## I. వినండి–చెప్పండి.

1. 'వందేమాతరం' గేయాన్ని నేర్చుకొని పాడండి.
2. జాతీయ నాయకుల పేర్లను తెలపండి.
3. మీకు తెలిసిన కొన్ని రాష్ట్రాల పేర్లు, అక్కడ మాట్లాడే భాషలను చెప్పండి.
4. మన జెండాలో ఉండే రంగులేవి ? మధ్యలోని చక్రం దేనిని తెలియజేస్తుంది ?

## II. సంభాషించండి.

1. మన జాతీయగీతమేది ? దానిని రచించినదెవరు ?
2. జెండాలోని ఏ రంగు శాంతిని తెలియజేస్తున్నది ?
3. గాంధీ బోధించినదేమి ?

## III. తెలుసుకోండి–నేర్చుకోండి–రాయండి.

### అ. ప్రశ్నలకు జవాబులు రాయండి.

1. వేటిని పెంచాలని కవి అన్నాడు ?
2. భారతీయులు ఏ మార్గంలో నడవాలి ?

### ఆ. ఖాళీలను సరియైన పదాలతో పూరించండి.

1. జాతి ———— నిలుపండీ.
2. శాంతి ———— నడవండీ.
3. వివిధ ———— నేర్వండీ.

### ఇ. కింది పట్టికలోని పదాలను కలిపి అర్థవంతమైన వాక్యములను రాయండి.

| | | |
|---|---|---|
| మీరు | పాఠము | వెళ్ళాము. |
| అతడు | తోటకు వెళ్ళి | ఆశ్చర్యపోయారు! |
| వారు | అంత ఎత్తు భవనాన్ని చూసి | చూశావా ? |
| నీవు | పాఠశాలకు | చదవలేదా ? |
| మేము | ఏం చేశారో | పూలు తెచ్చాడా ? |
| | ఎంత పొడుగ్గా | ఉన్నాడో ! |

## IV. భాషను తెలుసుకుందాం.

### అ. జతపరచండి.

1. పాడిపంటలు — అ. చాటండీ.
2. గాంధీ బోధలు — ఆ. పెంచండీ.
3. భారతీయతను — ఇ. చదవండీ.

### ఆ. వ్యతిరేకపదాలు రాయండి.

1. గౌరవము x
2. సహనము x
3. శాంతి x

### ఇ. ఉక్త లేఖనం

1. గాంధీ
2. భారతీయత
3. శాంతి
4. బోధ

### భాషాక్రీడ

నామవాచక పదాలతో అంత్యాక్షరి ఆడుదాం

మామిడి
↙
ఢమరు
↙
రుద్రమ దేవి
↙
విజయవాడ
↙




Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in

## V. సమాచార పేటిక తెరుద్దాం.

మన జాతీయ గీతాన్ని, జాతీయ పతాకాన్ని గురించిన సమాచారం అంతర్జాలంలో చదివి తెలుసుకుందాం.

# కాలములు

| జరిగిన పనిని<br>తెలియజేయుకాలము<br>**భూతకాలము** | జరుగుచున్న పనిని<br>తెలియజేయుకాలము<br>**వర్తమానకాలము** | జరుగబోవు పనిని<br>తెలియజేయుకాలము<br>**భవిష్యత్కాలము** |
|---|---|---|
|  |  |  |
| పాలు తాగెను. | పాలు తాగుచున్నది. | పాలు తాగబోవుచున్నది. |
|  |  |  |
| పుస్తకములు సంచిలో<br>పెట్టెను. | పుస్తకములు సంచిలో<br>పెట్టుచున్నాడు. | పుస్తకములు సంచిలో<br>పెట్టబోవుచున్నాడు. |
|  |  |  |
| పూలను కోసెను. | పూలను కోయుచున్నది. | పూలను<br>కోయబోవుచున్నది. |

ఉ.సూ : గేయములను, కవితలను లయబద్ధంగా పాడించండి.




Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in

# 2 దయాగుణం



**నేపథ్యం:** మీరెప్పుడైనా ఇతర ప్రాణుల బాధను చూసి సమానుభూతి పొందారా ! ఈ పాఠంలో ప్రాణులపట్ల దయాగుణం కలిగి ఉండాలని తిలక్ ఏం చెప్పాడో తెలుసుకుందాం.



తిలక్ వేసవి సెలవుల్లో తాతగారి ఊరెళ్ళాడు. తన స్కూలు విషయాలు, ఊరి విషయాల గురించి తాతతో కబుర్లు చెప్పాడు. సాయంకాలం షికారుకు పంట పొలాలవైపు వెళ్ళాడు. అతనికి అక్కడ కొందరు పిల్లలు కనిపించారు. వారిలో కొందరు కుక్కలపైకి రాళ్ళు విసురుతూ వినోదిస్తున్నారు. మరికొందరు పిల్లలు తూనీగలను పట్టుకోడానికి గంతులేస్తున్నారు. ఇద్దరు పిల్లలు సీతాకోక చిలుకలను పట్టుకునేందుకు పరిగెడుతున్నారు.

అది చూసి తిలక్‌కు చాలా బాధ కలిగింది. చప్పట్లు కొట్టి వారిని తనవద్దకు రమ్మని పిలిచాడు. కొత్త అబ్బాయిని చూడగానే పిల్లలు పరుగెత్తుకొచ్చారు. అలా రావటంలో ఓ పిల్లవాడు కిందపడి పోయాడు. అతని కాలికి చిన్న గాయమైంది. ఏడవడం మొదలుపెట్టాడు. తిలక్ పిల్లలకు తనను పరిచయం చేసుకున్నాడు. వారితో కబుర్లు చెప్పాడు. తర్వాత ఆ పిల్లవాడిని "ఎందుకలా




Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in

ఏడుస్తున్నావు? కాలు మంటగా ఉందా?'' అని అడిగాడు. ఆ పిల్లవాడు ఔనన్నాడు.

తిలక్ వారితో ''మనకు చిన్న గాయమైతే చాలు మంటతో అల్లాడి పోతాము. ఏడుస్తాము. ఆ కుక్కలను రాళ్ళతో కొడితే వాటికి కూడా మనలాగే దెబ్బ తగులుతుంది. తూనీగలను పట్టుకుంటే అవి తోకలు తెగి, బాధతో గిలగిలలాడుతాయి. సీతాకోక చిలుకలు రెక్కలు తెగితే విలవిలలాడుతాయి. వాటికీ మనలాగే ప్రాణముంది. బాధ, నొప్పి వుంటుంది. ఇంత పెద్ద శరీరం గల మనమే చిన్న గాయానికి తట్టుకోలేము. అంత చిన్న జీవులు ఎంత బాధ పడతాయో ఆలోచించండి? అలా చేయటం తప్పు. ప్రాణులపట్ల దయాగుణం కలిగి ఉండాలి'' అన్నాడు.

పిల్లలకు తిలక్ చెప్పింది అర్థమయింది. ''నిజమే ! బాధ అన్నది అన్ని ప్రాణులకు సమానమే ! ఇంకెప్పుడు ఇలాంటి పనులు చేయం'' అన్నారు పిల్లలు. తిలక్ మనసు ఆనందంతో ఉరకలు వేసింది.

**పశుపక్ష్యాదుల పట్ల దయ కలిగి ఉండాలి.**



## I. వినండి–చెప్పండి.

1. మీరు షికారుకు ఏయే ప్రదేశాలకు వెళ్ళారు ?
2. వేసవి సెలవుల్లో మీరు చూసిన ప్రదేశాలేవి ?
3. మీ తాతగారు ఏ ఊళ్ళో వుంటారు ?
4. ఊళ్ళో ఇంకా ఎవరెవరు ఉంటారు ?

## II. సంభాషించండి.

1. నీ స్నేహితునకు గాయమైతే నీవు ఏ విధంగా సహాయం చేస్తావు ?
2. ప్రథమ చికిత్స కొరకు ఏమి జాగ్రత్తలు తీసుకోవాలి ?
3. సీతాకోకచిలుక, చిలుక, తూనీగ కాకుండ ఇంకా ప్రకృతిలో మీరు చూసే ప్రాణుల పేర్లు చెప్పండి.

## III. కొత్త పదాలు నేర్చుకుందాం.

వినోదం = సరదా, ఆనందం; గాయం = దెబ్బ;
అల్లాడిపోవు = బాధపడు.



Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in

## IV. చదవండి-చెప్పండి-రాయండి.

### అ. సరియైన పదం గుర్తించి రాయండి.

1. తిలక్ షికారుకు వెళ్ళినది
   (అ) ఊరికి (ఆ) పంట పొలాలవైపుకు
   (ఇ) పార్కుకి (ఈ) సినిమాకు
2. ప్రాణులపట్ల కలిగి వుండవలసినది.
   (అ) దయాగుణం (ఆ) క్షమాగుణం
   (ఇ) కోపగుణం (ఈ) ఈర్ష్యాగుణం
3. తిలక్ మనసు ఉరకలు వేసింది.
   (అ) ఉత్సాహంతో (ఆ) ఆనందంతో
   (ఇ) ఆహ్లాదంతో (ఈ) ఉల్లాసంతో

### ఆ. ఒక్క వాక్యంలో జవాబులు రాయండి.

1. తిలక్ వేసవి సెలవుల్లో ఎక్కడికి వెళ్ళాడు ?
2. తిలక్‌కు ఎందుకు బాధ కలిగింది ?
3. పిల్లవాడు ఎందుకు ఏడ్చాడు ?
4. సీతాకోకచిలుక ఎందుకు విలవిలలాడింది ?

### ఇ. మూడు, నాలుగు వాక్యాల్లో జవాబులు రాయండి.

1. తిలక్‌కు పిల్లలు ఏం చేస్తూ కనిపించారు ?
2. తిలక్ పిల్లవాడిని ఏమడిగాడు ?
3. దయాగుణం గురించి తిలక్ ఏమన్నాడు ?
4. పిల్లలు తిలక్‌తో ఏమన్నారు ?

### ఈ. ఖాళీలను పూరించండి.

1. ఊరి విషయాల గురించి ________ తో కబుర్లు చెప్పాడు.
2. ________ అబ్బాయిని చూడగానే పిల్లలు పరుగెత్తుకొచ్చారు.
3. ________ రెక్కలు తెగితే విలవిలలాడుతాయి.

## V. భాషను తెలుసుకుందాం.

### అ. సొంతవాక్యాల్లో ఉపయోగించండి.

1. వినోదించు 2. అల్లాడిపోవు
3. గిలగిలలాడు 4. ఉరకలు వేయు

### ఆ. వాచకాలు గుర్తించండి.

1. పిల్లవాడు ఏడవడం మొదలుపెట్టాడు.
2. కుక్కలపైకి రాళ్ళు విసురుతూ వినోదిస్తున్నారు.
3. తిలక్ పిల్లలకు తనను పరిచయం చేసుకున్నాడు.

### ఇ. నామవాచకాలు, సర్వనామాలు, క్రియలు గుర్తించండి.

1. అతని కాలికి చిన్న గాయమైంది.
2. వారిని తన వద్దకు రమ్మని పిలిచాడు.
3. ప్రాణులపట్ల దయా గుణం కలిగి ఉండాలి.


**మేము సైతం.**
పశుపక్ష్యాదులను హింసించరాదనే నినాదాలతో ప్రచారం చేసే వీధి నాటకం వేస్తాం.

**నేనివి నేర్చుకున్నా.**
- ఏ ప్రాణిని హింసించరాదు.
- మన పొరపాట్లను సరిదిద్దుకోవాలి. ఇతరుల పొరపాట్లను సరిదిద్దాలి.

ఉ.సూ : ఇచ్చిన సూచనలను ఏకాగ్రతతో విని కృత్యమును ప్రత్యక్షంగా విద్యార్థులు చేసేటట్లు చూడండి.



Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in




**క్రియలు:**

కింది వాక్యాలను చదవండి.

అతడు అన్నము <u>తినుచున్నాడు</u>.

ఆమె పాఠము <u>రాయుచున్నది</u>.

**ఉపా** : సీతా ! గీతగీసిన పదాలు దేనిని తెలియచేయుచున్నవి ?

**సీత** : పనిని తెలియచేయుచున్నవి.

**ఉపా** : వీటిని ఏమంటారో తెలుసా ?

**విద్య** : 'పని పదాలు'

**ఉపా** : అది సరియైనదే. కానీ వీటిని 'క్రియ'లు అనాలి. ఇవి రెండు రకాలు. 'పై వాక్యంలోని తినుచున్నాడు, రాయుచున్నది', అనునవి వాక్యం యొక్క పూర్తి అర్థాన్ని తెలియచేస్తున్నాయి కదా. అందువలన వీటిని **'సమాపక క్రియలు'** అంటారు. ఇప్పుడు ఈ కింది వాక్యాలను చదవండి

**విద్య** : వాడు అన్నము <u>తిని</u>

ఆమె పాఠము <u>రాసి</u>

వారు బంతితో <u>ఆడుకొని</u>

**ఉపా** : పై వాక్యాలలో 'తిని, రాసి, ఆడుకొని' అనునవి వాక్యం యొక్క పూర్తి అర్థాన్ని తెలియజేయడం లేదు, అందువలన వీటిని **'అసమాపక క్రియలు'** అంటారు.

* క్రింది వాక్యములలో గీతగీసిన పదాలు ఏ క్రియలో రాయండి.

1. వాడు పాఠమును <u>చదివి</u>, గృహపాఠము <u>రాశాడు</u>.
2. ఆమె పూలను <u>కోసి</u>, మాల <u>కట్టుచున్నది</u>.
3. ఆమె పాటను <u>విని</u>, మేము చాలా <u>ఆనందించాము</u>.

YBHICH

**వాచకములు :-**

పురుషులను తెలియచేయు పదాలను **"మహద్వాచకము"** అందురు.

ఉదా :- రమణ, నాన్న, అన్న, తమ్ముడు మొదలగునవి.

స్త్రీలను తెలియచేయు పదాలను **"మహతీవాచకములు"** అందురు.

ఉదా :- అమృత, అమ్మ, అక్క, వనజ మొదలగునవి.

స్త్రీలను, పురుషులను కాక మిగిలిన వానిని తెలియచేయు పదాలను **"అమహద్వాచకములు"** అందురు.

ఉదా :- పక్షి, బల్ల, గోడ మొదలగునవి.



Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in

# 3 లేఖ





రమణి,
ఇంటి నం: 235/6145,
శ్రీవిద్యా కాలనీ,
పంత్ నగర్,
ముంబయి – 400075.
తేది : 10.12.2015

ప్రియమైన నాయనమ్మ, తాతయ్యలకు,

మీ మనమరాలు రమణి నమస్కరించి రాయుట. మీరు క్షేమముగా ఉన్నారని తలంచుచున్నాను. ఇక్కడ అమ్మ, నాన్న, చెల్లి అమృత, నేను క్షేమముగా ఉన్నాము.


నేను, చెల్లి బాగా చదువుకుంటున్నాము. డిసెంబరు 4వ తేదీన మా పాఠశాలలో ఆటల దినోత్సవము జరిగింది. లంగడి, తాడాట, పాటాటో పరుగు, గోనె సంచితో గెంతుట, ఖో–ఖో, సంగీత కుర్చీ మున్నగు ఆటల పోటీలు పెట్టారు. విద్యార్థులందరము వివిధ ఆటల పోటీలలో పాల్గొన్నాము. నేను గోనెసంచితో గెంతే పరుగు పందెంలో మొదటి బహుమతి పొందాను. అమృత వాళ్ళ జట్టు ఖో–ఖో ఆటలో మొదటి బహుమతి పొందారు. అంతేకాదు సంగీత కుర్చీ పోటీలో మా ఉపాధ్యాయురాలికి రెండవ బహుమతి వచ్చింది. ఈ కార్యక్రమానికి వచ్చిన అమ్మ, నాన్నలు ఎంతో సంతోషించారు. ఈ సంతోషాన్ని మీతో పంచుకోవాలని ఈ లేఖ రాస్తున్నాను.

ఈసారి వేసవి సెలవులకు మమ్మల్ని మీ దగ్గరకు తీసుకెళ్తానని నాన్న చెప్పారు. మీరు ఇచ్చే మామిడిపండ్లు, తాటి ముంజల కొరకు ఎదురు చూస్తున్నాము.

మీకు మా నమస్కారములు.

ఇట్లు,
మీ మనుమరాలు,
రమణి.

**చిరునామా:–**
శ్రీ సీతారామయ్య,
ఇంటి సం.: 287/36,
సురవరం వీధి,
పాల్వంచ,
ఖమ్మం జిల్లా,
తెలంగాణ రాష్ట్రం.





Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in

## I. వినండి-సంభాషించండి.

1. నీవు ఎవరికైనా లేఖ రాశావా ?
2. నీకు ఏయే ఆటలంటే ఇష్టం ?
3. మైదానంలో ఆడే ఆటలేవో తెలపండి.

## II. కొత్త పదాలు నేర్చుకుందాం.

తలంచుట = అనుకొనుట, ఆలోచించుట;

పాల్గొనుట = పాలుపంచుకొనుట.

## III. చదవండి-చెప్పండి-రాయండి.

### అ. ఖాళీలు పూరించండి.

1. నేను, చెల్లి బాగా ________
2. మా పాఠశాలలో ________ దినోత్సవము జరిగింది.
3. ఈ సంతోషాన్ని మీతో పంచుకోవాలని ________ రాస్తున్నాను.

### ఆ. ఒక్క వాక్యములో జవాబులు రాయండి.

1. రమణి ఎవరికి లేఖ రాసింది ?
2. పాఠశాలలో ఆటల దినోత్సవం ఎప్పుడు జరిగింది ?
3. విద్యార్థులు ఏయే ఆటలలో పాల్గొన్నారు ?
4. రమణికి ఏ ఆటలో మొదటి బహుమతి వచ్చింది ?
5. ఎవరి జట్టుకు ఖో-ఖో ఆటలో మొదటి బహుమతి వచ్చింది ?
6. తాతగారు ఏమిస్తారని పిల్లలు ఎదురు చూస్తున్నారు ?

### ఇ. 3-4 వాక్యాల్లో జవాబులు రాయండి.

1. రామణి రాసిన ఆటల దినోత్సవ విశేషాలను వివరించండి.
2. మీరెప్పుడైనా తెలుగులో ఉత్తరం రాశారా? వివరించండి.

## IV. భాషను తెలుసుకుందాం.

### అ. సొంత వాక్యాల్లో ఉపయోగించండి.

1. పందెం
2. బహుమతి
3. పాల్గొనుట


### ఆ. నామవాచక, సర్వనామం, క్రియల్లో గీతగీచిన పదాలు ఏ భాషాభాగాలో గుర్తించండి.

1. <u>మీరు</u> క్షేమంగా ఉన్నారని తలంచుచున్నాను.
2. అమ్మ, నాన్న ఎంతో <u>సంతోషించారు.</u>
3. మీ మనుమరాలు <u>రమణి</u> నమస్కరించి రాయునది.


### ఇ. కింది వానికి వాచకము మార్చి రాయండి.

| | | |
|---|---|---|
| ఉదా:- నాయనమ్మ | - | తాతయ్య |
| అమ్మ | - | ________ |
| ________ | - | ఉపాధ్యాయుడు |
| మనుమరాలు | - | ________ |
| ________ | - | అన్న |

## V. సృజనాత్మకత




**సమాచార పేటిక తెరుద్దాం :- వామనగుంటలాట**



గుంటలలో చింతగింజలు పోస్తూ ఆడే ఆటను గురించి అంతర్జాలంలో తెలుసుకోండి




Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in

# 4 నెలలు-ఋతువులు




**నేపథ్యం:** వివిధ కాలాల పేర్లు వాటికి సంబంధించిన చిత్రాలతో పట్టిక తయారు చేయండి. నెలలు ఋతువుల గురించి తెలుసుకోండి.



చైత్రము వైశాఖంబులము
వసంత ఋతువున వచ్చెదము
పూవులు పండ్లూ తెచ్చెదము
పుష్కలముగ మీకిచ్చెదము...



జ్యేష్ఠము ఆషాఢంబులము
ఎండాకాలము వచ్చెదము
ఎండలు మెండుగ తెచ్చెదము
చెప్పులు గొడుగులు కొనిపించెదము



శ్రావణ భాద్రపదంబులము
వర్షాకాలము వచ్చెదము
చెరువులన్ని నిండించెదము
పైరులెన్నో పండించెదము



Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in



ఆశ్వయుజ కార్తీకంబులము
శరదృతువున వచ్చెదము
చల్లని వెన్నెల తెచ్చెదము
సంతోషము మీకిచ్చెదము



మార్గశీర్ష పుష్యంబులము
చలికాలంబున వచ్చెదము
చలిచే గడగడలాడించెదము
గొంగళ్ళను కప్పించెదము



మాఘ ఫాల్గుణంబులము
శిశిర ఋతువులో వచ్చెదము
ఆకులన్ని రాల్పించెదము
చెట్లను మోళ్ళుగా చేసెదము...



Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in

## I. వినండి–చెప్పండి.

1. తెలుగు వారాల పేర్లు చెప్పండి.
2. మీకు ఎక్కువ సెలవులు ఏకాలంలో వస్తాయి?
3. కాలములెన్ని ? అవి ఏవి ?
4. వానను గురించిన గేయం పాడండి.

## II. సంభాషించండి.

1. చెరువులు నిండాలంటే ఏం కావాలి ?
2. వర్షాకాలంలో మనం తడవకుండా ఉపయోగించేవి ఏవి ?
3. చలికాలంలో ఏయే వస్తువులను వెచ్చదనం కోసం ఉపయోగిస్తాం ?

## III. చదవండి–చెప్పండి–రాయండి.

### అ. ఒక్క వాక్యంలో జవాబులు రాయండి.

1. వసంతఋతువు ఏ ఏ మాసాలలో వస్తుంది ?
2. వర్షాకాలం ఏయే మాసాల్లో వస్తుంది ?
3. చల్లని వెన్నెల ఇచ్చే ఋతువేది ?
4. చెరువులు నిండే కాలమేది ?

### ఆ. మూడు, నాలుగు వాక్యాల్లో జవాబులు రాయండి.

1. ఎండాకాలంలో ప్రకృతిలో వచ్చు మార్పులను రాయండి.
2. శిశిరఋతువును వర్ణించండి.

### ఇ. ఖాళీలు పూరించండి.

1. పూలు పండ్లు తెచ్చెదము ________ మీకిచ్చెదము
2. ఎండాకాలము వచ్చెదము ________ మెండుగ తెచ్చెదము
3. చల్లని వెన్నెల తెచ్చెదము ________ మీకిచ్చెదము
4. మాఘ ఫాల్గుణంబులము ________ ఋతువులో వచ్చెదము.

### ఈ. సరియైన సమాధానం గుర్తించి రాయండి.

1. పూలు, పండ్లు మెండుగ వచ్చు కాలం
   (అ) శరదృతువు (ఆ) శిశిరఋతువు
   (ఇ) వసంతఋతువు (ఈ) గ్రీష్మఋతువు
2. చెరువులు నిండు మాసం
   (అ) జ్యేష్ఠమాసం (ఆ) శ్రావణమాసం
   (ఇ) కార్తీకమాసం (ఈ) ఫాల్గుణమాసం
3. ఆకులు రాలు ఋతువు
   (అ) శిశిరఋతువు (ఆ) శరదృతువు
   (ఇ) వసంతఋతువు (ఈ) వర్షఋతువు

## IV. భాషావగాహన :

### అ. సొంత వాక్యాల్లో ఉపయోగించండి.

1. పుష్కలము
2. గడగడలాడించు
3. మెండుగ

### ఆ. గీతగీసిన పదాలు క్రియ, విశేషణములలో దేనికి చెందినవో రాయండి.

1. చెప్పులు, గొడుగులు <u>కొనిపించెదము</u>.
2. పైరు లెన్నో <u>పండించెదము</u>.
3. <u>చల్లని</u> వెన్నెల తెచ్చెదము.
4. ఆకులన్ని <u>రాల్పించెదము</u>.

## V. సృజనాత్మకత: జట్టుపని

వేరువేరు ఋతువుల్లో ప్రకృతిలో వచ్చు మార్పులను చిత్రముల ద్వారా చూపుదాం.



Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in

## హరితసైన్యం ప్రాజెక్టు




ఇల్లు–పరిసరాల స్వచ్ఛత యొక్క ప్రాముఖ్యత, ఆవశ్యకతల గురించిన నినాదాలను రాయండి. ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో వీధి నాటికలను ప్రదర్శించండి.

### * సమాచార ఖజానా తెరుద్దాం.

| క్రమ సంఖ్య | మాసములు | ఋతువులు | కాలములు |
|---|---|---|---|
| 1 | చైత్ర, వైశాఖములు | వసంత ఋతువు | ఎండాకాలము |
| 2 | జ్యేష్ఠ, ఆషాఢములు | గ్రీష్మ ఋతువు | |
| 3 | శ్రావణ, భాద్రపదములు | వర్షఋతువు | వానాకాలము |
| 4 | ఆశ్వయుజ, కార్తీకములు | శరదృతువు | |
| 5 | మార్గశిర, పుష్యములు | హేమంతఋతువు | చలికాలము |
| 6 | మాఘ, పాల్గుణములు | శిశిర ఋతువు | |




Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in

**విశేషణము :-**




ఉపా : నా చేతిలో ఏం ఉన్నది ?
రఘు : 'ఆపిల్' పండు.
ఉపా : ఇది ఏ భాషాభాగమును తెలియచేస్తుంది ?
వనజ : నామవాచకము.
ఉపా : ఇది ఏ 'రంగు'లో ఉన్నది ?
కరుణ : <u>'ఎర్రగా'</u>
ఉపా : దీని 'రుచి' ఎట్లా ఉంటుంది ?
సలీం : <u>'తియ్యగా'</u>
ఉపా : డేవిడ్ ! 'ఎర్రగా, తియ్యగా' అనేవి దేన్ని తెలియజేస్తున్నాయి ?
డేవిడ్ : ఆపిల్ పండు విశేషాన్ని తెలియజేస్తున్నాయి.
ఉపా : కాబట్టి వీటిని మనం ఏమనవచ్చు ?
విద్యార్థులు : 'విశేషాలు'
ఉపా : కాదు. విశేషణము. ఇప్పుడు మీరు విశేషణము అంటే ఏంటో చెప్పండి.
లలిత : నామవాచకము యొక్క విశేషమును తెలుపునది **విశేషణము**.
ఉపా : అంతేకాదు. నామవాచకము యొక్క గుణక్రియాది విశేషములను గురించి తెలియజేయునది విశేషణము.




పండు ఎర్రగా ఉంది.

______________________

______________________

______________________

**కింది వాక్యములను గమనించండి.**

- ఆ గుర్రము <u>వేగముగా</u> పరుగెత్తుచున్నది.
- ఆమె <u>చక్కగా</u> పాడుచున్నది.
- కిరణ్ అక్షరములను <u>గుండ్రంగా</u>, అందంగా వ్రాయుచున్నాడు.
- వాడు సీతాఫలములను <u>శుభ్రముగా</u> కడిగినాడు.

ఉపా : గీతగీసిన పదాలు భాషాభాగములలో దేనిని తెలియజేయుచున్నవి ?
కిరణ్ : 'విశేషణములు'
ఉపా : సాయీ ! ఈ విశేషణములు దేని గురించి తెలియజేయుచున్నవి ?
సాయి : క్రియను గురించి తెలియజేయుచున్నవి ?
ఉపా : స్వరూప్ ! వీటిని మనం ఏమనవచ్చు ?
స్వరూప్ : 'క్రియా విశేషణాలు'

**కింది వాక్యాలలో క్రియావిశేషణములను గుర్తించండి.**

1) వాళ్ళు ఉత్సాహంగా పని చేయుచున్నారు.
2) కాళ్ళూ, చేతులూ నీరసంతో వేలాడి పోయాయి.



Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in


# 5 భోజరాజు

YCP6HF

**నేపథ్యం:**

- బాబా ఆమ్టే సేవలను గురించి అంతర్జాలంలో చదివి తరగతిలో చర్చించండి.
- మీరు మీ కుటుంబంలోని వారు ఎప్పుడైనా సహాయ పడ్డారా? దానిని గురించి రాయండి.
- '**మానవసేవే మాధవసేవ**' అనే విషయాన్ని ఈ పాఠం ద్వారా తెలుసుకొండి.

ఒక రోజు భోజరాజు నిద్రలో హఠాత్తుగా మేల్కొన్నాడు. కిటికీలో నుండి ఒక బ్రహ్మాండమైన వెలుగు క్రిందకి దిగి నడుస్తున్నట్లుగా కన్పించింది. ఆ వెలుగులో ఒక దేవదూత కన్పించాడు. ఆ దేవదూత చేతిలో ఒక పుస్తకం బంగారు పూతతో మెరుస్తున్నది. మరో చేతిలో వజ్రాలు పొదిగిన కలం ఉన్నది. ఆ దేవదూత ఏదో రాస్తున్నాడు.



'ఓ దేవదూతా ! బంగారు పుస్తకంలో ఏమి రాస్తున్నావు ?' అని అడిగాడు భోజరాజు.

'ప్రజాసేవ చేస్తున్న వారి పేర్లను రాస్తున్నాను' అందరికన్నా ముందు నీపేరే రాశానని సమాధానం చెప్పాడు.

భోజరాజుకు చాలా ఆనందం కలిగింది.

మర్నాడు మళ్ళీ ఆ దేవదూత భోజరాజుకి కన్పించాడు. ఈసారి కూడా అదే పుస్తకంలో, ఆ కలంతోనే మళ్ళీ ఏదో రాస్తున్నాడు.

'ఈరోజు మళ్ళీ ఏమి రాస్తున్నారు ?' అని వినయంగా అడిగాడు భోజరాజు.



Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in

'దేశంలో ఉన్న భగవద్భక్తి కలిగిన వారి పేర్లు రాస్తున్నాను అన్నాడు దేవదూత.

రాజుగారికి నిరాశ కల్గింది. అందులో తన పేరు ఉండదు. ప్రజాసేవ తప్ప భగవంతుని అంతగా పూజించలేదు తను. కనీసం ప్రతిరోజు ప్రార్థన చేయటానికి, పూజించటానికి తనకి తీరిక లేదు అని తన మనస్సులో అనుకున్నాడు భోజరాజు.

భోజరాజు మనస్సులోని మాటలను గ్రహించిన దేవదూత ముందుగా, అందరికంటే పైన మీ పేరు రాస్తున్నాను' అన్నాడు.

భోజరాజు ఆశ్చర్యపోతూ, 'మరి నేనెప్పుడూ భగవంతుని గురించి అంతగా ప్రార్థించడంగాని, పూజించడంగాని చెయ్యలేదే?' అన్నాడు.

'మానవసేవయే మాధవసేవ'... మీరు చేస్తున్న ప్రజాసేవకు భగవంతుడు సంతుష్టి చెందాడు. మీరు భగవంతుని సేవకులైనారు' అని వివరించాడు దేవదూత.

## మానవసేవే మాధవసేవ

ఉ.సూ : కథలు, కవితలు, వైజ్ఞానిక, సాహస కథలు మొదలగు పఠనసాహిత్యాన్ని విద్యార్థులకు అందుబాటులో ఉండేటట్లు చేసి వారిలో పఠనాసక్తిని పెంపొందింప చేయండి.

### I. వినండి-సంభాషించండి.

1. 'మానవసేవ' అంటే ఏమిటి ? మానవసేవ చేసిన కొందరి గురించి చర్చించండి.
2. నీకు వచ్చిన కలను గురించి మిత్రునకు తెలియజేయి.

### II. కొత్త పదాలు నేర్చుకుందాం.

హఠాత్తుగా = ఒక్కసారిగా

బ్రహ్మాండమైన = గొప్పదైన

వజ్రాలుపొదిగిన = వజ్రాలు పెట్టబడిన

భగవద్భక్తి = దేవునిపై భక్తి

సంతుష్టి = తృప్తి

### III. చదవండి-చెప్పండి-రాయండి.

#### అ. సరియైన సమాధానం గుర్తించి రాయండి.

1. భోజరాజుకు వెలుగులో కనిపించినది

   (అ) పుస్తకం (ఆ) కలం

   (ఇ) దేవదూత (ఈ) బంగారం

2. మానవసేవయే ________

   (అ) దేశసేవ (ఆ) మాధవసేవ

   (ఇ) మాతృసేవ (ఈ) పితృసేవ

#### ఆ. ఒక్క వాక్యంలో జవాబులు రాయండి.

1. దేవదూత ఏం చేస్తున్నాడు ?
2. భోజరాజు దేవదూతని ఏమని ప్రశ్నించాడు?
3. భోజరాజు మనసులోని మాటలను గ్రహించిన దేవదూత ఏమన్నాడు ?

#### ఇ. మూడు, నాలుగు వాక్యాల్లో జవాబులు రాయండి.

1. హఠాత్తుగా మేల్కొన్న భోజరాజు ఏం చూశాడు ?
2. రెండవ రోజు భోజరాజుకు దేవదూతకు మధ్య జరిగిన సంభాషణ ఏమిటి ?
3. దేవదూత భోజరాజుకి ఏమని వివరించాడు?



Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in

### ఈ. ఖాళీలను పూరించండి.

1. భోజరాజు నిద్రలో ———— మేల్కొన్నాడు.
2. మీరు చేస్తున్న ————కు భగవంతుడు సంతుష్టి చెందాడు.

### ఈ. వాక్యాంగములను గుర్తించండి.

1. దేవదూత పుస్తకంలో రాస్తున్నాడు.
2. భోజరాజు దేవదూతను ప్రశ్నించాడు.
3. రాజుగారికి నిరాశ కలిగింది.

## IV. భాషావగాహన :

### అ. సొంత వాక్యాల్లో ఉపయోగించండి.

1. హఠాత్తుగా 2. హాయిగా 3. సంతుష్టిచెందు

### ఆ. గీతగీసిన పదాలు ఏ భాషాభాగాలో రాయండి.

1. ఒక <u>పుస్తకం</u> <u>బంగారు</u> పూతతో మెరుస్తున్నది.
2. <u>దేవదూత</u> భోజరాజుకు కన్పించాడు.
3. అందరికంటే పైన <u>మీ</u> పేరు <u>రాస్తున్నాను</u>.
4. అందులో <u>తన</u> పేరు ఉండదు.

### ఇ. కాలాలను గుర్తించండి.

1. దేవదూత రాయబోవుచున్నాడు.
2. ఈరోజు మళ్ళీ ఏమి రాస్తున్నారు ?

### ఉ. వాచకాలు రాయండి.

1. భోజరాజు 2. పుస్తకం
3. భగవంతుడు 4. కలం

## V. గ్రంథాలయ సమయం :

1. మదర్ థెరీసా, శిబి చక్రవర్తి, రంతిదేవుడు వంటి మహనీయుల గురించి గ్రంథాలయంలోని పుస్తకాలు చదివి, సొంత వాక్యాల్లో రాద్దాం.

2. తుఫాను, భూకంపం వచ్చిన సందర్భాలలో వార్తాపత్రికలలో వచ్చిన చిత్రములను సేకరించి ఆల్బమ్ తయారు చేద్దాం, ఆయా సందర్భాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు తెలుసుకుందాం.

### వాక్యాంగాలు :

కింది వాక్యాలు చదవండి.

| ఆమె పూలను కోయుచున్నది. | వారు పాటను పాడుచున్నారు. | దేవదూత పేర్లను రాస్తున్నాడు. |
|---|---|---|

పై వాక్యాలలో 'కోయుచున్నది', 'పాడుచున్నారు', 'రాస్తున్నాడు'– ఈ పదాలు దేనిని తెలియజేయుచున్నవి? పనిని తెలియచేయుచున్నవి. ఇట్టి పనిని తెలియచేయు పదాలను క్రియలు అంటారు. క్రియా పదమును ఎవరు ? అని ప్రశ్నించినచో వచ్చు సమాధానమే 'కర్త', ఎవరు కోయుచున్నారు అని ప్రశ్నించినచో 'ఆమె' అని సమాధానము వచ్చును. కావున 'ఆమె' అనునది **'కర్త'.**

అదే విధంగా క్రియా పదాన్ని 'ఎవరిని, దేనిని' అని ప్రశ్నించినచో వచ్చు సమాధానమే **'కర్మ'.** దేనిని కోయుచున్నది? అని ప్రశ్నించినచో 'పూలను' అని సమాధానం వచ్చును. కావున 'పూలను' అను పదము 'కర్మ' యైనది. **ఈ కర్త, కర్మ, క్రియలనే వాక్యాంగములు అని అంటారు.**



Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in

# 6 అల్లిక పిట్ట



**నేపథ్యం:**

● రకరకాల పక్షులు వాటి నివాసస్థానాల చిత్రాలను అంతర్జాలం నుండి సేకరించి ఒక చక్కని తరగతి ఆల్బమ్ తయారు చేయండి. అల్లిక పిట్ట నేర్పరితనం ఎంత గొప్పగా ఉంటుందో ఈ గేయంలో చూద్దామా!

ఎంతనేర్పరీ గిజిగాడు
వింత అల్లికల మొనగాడు
లోకంలో ఎక్కడ వెతికిన
ఇంతటి ఘనుడూ కనరాడు.

తాటీ ఈత చెట్లకు పోయి
నోటి తోటి నారను చీరీ
కడకొమ్మ మనసుకు నచ్చి
పోసపోస గూడుగ కూర్చె.

అదే తన మేడనుకొని
మేడలోన గుండెను దాచి
ఎండా వాన చలిగాలులలో
బతుకును గెలిచే పిట్టలరేడు.

గిజిగాని గూళ్ళను చూసి
చిత్రకళలు పుట్టినవేమో !
అగ్గి పెట్టెల పట్టే చీరలు
అతి నాజూకుగ అల్లింద్రేమో !







Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in

## I. వినండి–చెప్పండి.

1. పిట్టలు గూళ్ళను ఎక్కడ, ఎందుకు కడతాయి ?
2. గూటిలోని పిల్లలకు ఆహారాన్ని పక్షులు ఎలా అందిస్తాయి ?
3. కాకి గూటిలో గుడ్లను పెట్టే పిట్ట ఏది ?
4. కోడిగుడ్డు పిల్లగా ఎలా మారుతుందో చెప్పగలవా ?

## II. సంభాషించండి.

1. పక్షులు వేటిని ఉపయోగించి గూళ్ళను నిర్మిస్తాయి?
2. గూడును అల్లే పురుగు ఏదో చెప్పండి ?
3. ఏయే చెట్ల నుండి నారను తీయవచ్చు?
4. నారతో తయారు చేసే కొన్ని వస్తువుల పేర్లను చెప్పండి.

## III. కొత్త పదాలు నేర్చుకుందాం.

ఘనుడు = గొప్పవాడు;
కడకొమ్మ = కొమ్మ చివర; పోస = పోచ (ఒక నారపీచు); రేడు = రాజు.

## IV. చదవండి–చెప్పండి–రాయండి.

### అ. ఒక్కొక్క వాక్యంలో జవాబులు రాయండి.

1. వింత అల్లికల మొనగాడెవరు ?
2. గిజిగాడు ఏయే చెట్లనుండి నారను తీస్తాడు?
3. చిత్రకళలు వేటిని చూసి పుట్టి వుంటాయని కవి అన్నారు ?

### ఆ. మూడు, నాలుగు వాక్యాల్లో జవాబులు రాయండి.

1. గిజిగాడు గూడును ఏవిధంగా కూరుస్తాడో రాయండి.
2. గిజిగాడు అల్లిక గూడు ఎవరెవరిని ఎలా ప్రభావితం చేసిందని కవి అన్నారు?

### ఇ. ఖాళీలను పూరించండి.

1. లోకంలో ఎక్కడ వెతికిన ఇంతటి ________ కనరాడు.
2. కడకొమ్మ మనసుకు నచ్చి ________ గూడుగ కూర్చె.
3. ఎండా, వాన, చలి గాలులలో బతుకును గెలిచే ________
4. గిజిగాని గూళ్ళను చూసీ ________ పుట్టినవేమో.

## V. భాషావగాహన :

### అ. సొంతవాక్యాల్లో ఉపయోగించండి.

1. నేర్పరి 2. ఘనుడు 3. నాజూకుగా

### ఆ. గీతగీసిన పదాలు ఏ భాషాభాగాలో రాయండి.

1. ఎంత నేర్పరి <u>గిజిగాడు</u>.
2. పోసపోస గూడుగ <u>కూర్చె</u>.
3. బతుకును గెలిచే పిట్టల <u>రేడు</u>.
4. <u>అతినాజూకుగా</u> అల్లింద్రేమో !

### ఇ. వాక్యాంగములను గుర్తించండి.

1. అల్లిక పిట్ట నోటితో నారను చీరును.
2. గిజిగాడు గూడును కూర్చెను.

### ఈ. సృజనాత్మకత :

మీరు చూచిన ఆయా పక్షుల గూళ్ళను చిత్రీకరించి రెండు, మూడు వాక్యాలు రాయండి.

### సమాచార ఖజానా తెరుద్దాం:-

**'గిజిగాడు'** అనే పిట్ట పిచ్చుకను పోలి ఉంటుంది. ఇవి మేత మరియు గూటి నిర్మాణానికి కావలసిన నారగడ్డి లభించే గడ్డి ప్రదేశాలలో, పొలాల్లో గుంపులు, గుంపులుగా కనబడతాయి. ఎంతో నైపుణ్యంతో నారతో అల్లిన గూళ్ళను మనం రైళ్ళలో వెళ్తూ కూడా చెట్లకు చూడవచ్చు. ఈ గూళ్ళు సాధారణంగా నీటి ఒడ్డున ఈత, ముళ్ళ చెట్లకు నీటిపై వేలాడుతుంటాయి. ఈ కారణంగా అవి శత్రువుల బారినుండి రక్షింపబడతాయి.

ఈ పిట్టను గురించిన ఆసక్తికరమైన ఇతర విషయాలను అంతర్జాలంలో చదివి తెలుసుకోండి.



Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in



# 7 తమాషా కథ



రెండు  లకు రొట్టె దొరికింది. దానిని సమానంగా పంచమని  ని కోరాయి. ఆ  వెంటనే  కి వెళ్లింది. ఒక  తీసుకొని వచ్చి  ముందు కూర్చుంది. ఆ త్రాసులో తూచి తమకు  ను సమంగా పంచమని కోతిని కోరాయి.  రొట్టెను రెండు భాగాలు చేసి  లోని పళ్ళాలలో వేసింది.  లో ఒక పళ్ళెం పైకి లేచింది. ఇంకొక పళ్ళెం కిందికి దిగింది. కిందికి దిగిన పళ్ళెంలో ఎక్కువ  ఉందని కోతి  ను కొంచెం విరిచి తినేసింది. మళ్ళీ తూచింది. త్రాసు పళ్ళాలు కిందికి పైకి అయ్యాయి.  మళ్ళీ ఎక్కువ ఉన్న రొట్టెను విరిచి తినింది. ఇలా చేస్తూ రొట్టె అంతా తినేసింది.  రెండూ బిక్కముఖాలు వేసుకొని వెళ్ళాయి.

## పోరునష్టం – పొందు లాభం

**I. వినండి–చెప్పండి.**

**అ. ఒక్క వాక్యంలో జవాబులు రాయండి.**

1. రొట్టె ఎవరికి దొరికింది ?
2. కోతి ఊళ్ళోకి వెళ్ళి ఏం తెచ్చింది ?
3. రొట్టెను పూర్తిగా ఎవరు తినేసారు ?

**ఆ. మూడు–నాలుగు వాక్యాల్లో జవాబులు రాయండి.**

1. కోతి రొట్టెను ఏ విధంగా పంచాలనుకుంది?
2. పిల్లులు ఎందుకు బిక్కముఖాలు వేసాయి ?

**ఇ. ఖాళీలను పూరించండి.**

1. కోతి వెంటనే ________ కి వెళ్ళింది.
2. ________ ను సమంగా పంచమని కోతిని కోరాయి.
3. ఒక ________ పైకి లేచింది.
4. త్రాసు పళ్ళాలు ________ అయ్యాయి.

**ఈ. గీతగీసిన పదాలు ఏ భాషాభాగాలో రాయండి.**

1. <u>దానిని</u> సమానంగా పంచమని కోతిని <u>కోరాయి</u>.
2. <u>కోతి</u> రొట్టెను <u>కొంచెం</u> విరిచి తినింది.
3. పిల్లులు రెండూ <u>బిక్క</u> ముఖాలు వేసుకొని వెళ్ళాయి.




Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in

**సృజనాత్మకత:** బొమ్మలు, సంఖ్యలు, పదాలతో కథను పూరించండి. కథకు పేరు పెట్టండి.

______

అనగనగా ఒక ______ ఆ రాజుకు ______ గురు కొడుకులు. ఏడుగురు కొడుకులు ఏడు ______ లు పట్టుకొచ్చారు. ఆ ఏడు చేపలను వారు ఎండబెట్టారు. వానిలో ఒక ______ ఎండలేదు. అప్పుడు



**రాజకుమారులు** : చేపా ! ______ ! ఎందుకు ఎండలేదు ?

**చేప** : గడ్డిమోపు అడ్డం వచ్చింది.

**రాజకుమారులు** : గడ్డిమోపా ! ______ ! ఎందుకు అడ్డమొచ్చావు ?

**గడ్డిమోపు** : ఆవూ ______ మేయలేదు.

**రాజకుమారులు** : ఆవూ ! ______ ! ఎందుకు ______ లేదు?

**ఆవు** : పశులకాపరి నన్ను మేపలేదు

**రాజకుమారులు** : పశువులకాపరీ ! పశువుల ______ ! ఆవునెందుకు మేపలేదు ?

**పశువులకాపరి** : అవ్వ నాకు బువ్వ ______ లేదు.

**రాజకుమారులు** : అవ్వా ! అవ్వా ! ఎందుకు ______ పెట్టలేదు ?

**అవ్వ** : పాప ఏడ్చింది.

**రాజకుమారులు** : పాపా ! ______ ! ఎందుకు ఏడ్చావు ?

**పాప** : చీమ కుట్టింది.

**రాజకుమారులు** : చీమా ! చీమా ! ______ ? కుట్టావు ?

**చీమ** : నా బంగారు పుట్టలో ______ పెడితే నేను కుట్టనా ?





Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in

# 8 చెప్పుకోండి చూద్దాం!

**నేపథ్యం:**
మీ ఇల్లు- పాఠశాల- పరిసరాలలోని చెట్లను గమనించి చూడండి. వాటి పేర్లను ఉపయోగాలను గురించి మీ తల్లిదండ్రులను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోండి.

చేదు గుణాలను కలిగున్నా
మంచి గాలి నందించేది
ఉగాది పచ్చడిలో విధిగా
ఉంటానంటూ వచ్చేది ఏది ?





మండుటెండలో మధుర రసాలను
మెండుగా అందించేది
శుభకార్యాలకు మన గుమ్మాలకు
తోరణాలుగా నిలిచేది
ఏది ?



అన్నం తినగా ఆకులను
ఆకలి తీరగ ఫలాలను
ప్రేమగా అందించేది
పెరటిలోనూ మొలిచేది
ఏది ?



Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in

## I. వినండి-సంభాషించండి.

1. చెట్లనుండి మనకు ఏమేమి లభిస్తాయి?
2. చెట్లు ఏయే జీవులకు ఎలా ఆశ్రయాన్ని ఇస్తున్నాయో తెలియజేయండి.
3. గింజల ద్వారా పెరిగేవి, టెంకల ద్వారా పెరిగేవి, మొక్కలు నాటడం ద్వారా పెరిగే చెట్లను గురించి సంభాషించండి.



## II. కొత్త పదాలు నేర్చుకుందాం.

విధిగా = తప్పనిసరిగా; మధుర = తీయని;
మెండుగా = ఎక్కువగా
పెరడు = ఇంటి ఆవరణలోని వెనుక భాగం.

## III. చదవండి-చెప్పండి-రాయండి.

### అ. సరియైన సమాధానం గుర్తించి రాయండి.

1. చేదు గుణాలను కలిగి ఉండే చెట్టు.
   (అ) రావి (ఆ) వేప
   (ఇ) జామ (ఈ) నేరేడు
2. శుభకార్యాల్లో గుమ్మాలకు కట్టేవి.
   (అ) మామిడాకులు (ఆ) అరిటాకులు
   (ఇ) వేపాకులు (ఈ) చింతాకులు
3. అన్నం తినడానికి ఉపయోగించే ఆకులు.
   (అ) తామరాకులు (ఆ) రావాకులు
   (ఇ) అరిటాకులు (ఈ) మామిడాకులు

### ఆ. ఒక్కొక్క వాక్యంలో జవాబులు రాయండి.

1. ఎండాకాలంలో మధుర ఫలాలు అందించునదేది ?
2. ఆకలి తీరే పండ్లను ఇచ్చే చెట్టు ఏది ?

### ఇ. మూడు, నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి.

1. వేప ఉపయోగాలు రాయండి.
2. మామిడి మనకు ఎన్ని విధాలుగా ఉపయోగపడుతున్నది ?
3. పెరటిలో పెంచుకొనే మొక్కల పేర్లను రాయండి.

## IV. భాషావగాహన :

### అ. సొంతవాక్యాల్లో ఉపయోగించండి.

1. మండుటెండ 2. తోరణాలు

### ఆ. వ్యతిరేకపదాలు రాయండి.

1. చేదు X 2. మంచి X
3. ప్రేమ X

### ఇ. గీతగీసిన పదాలు ఏ భాషాభాగాలో రాయండి.

1. <u>మంచి</u> గాలి నందించేవి చెట్లు.
2. మధుర రసాలను <u>మెండుగా</u> అందించేవి.
3. మన <u>గుమ్మాలకు</u> తోరణాలుగా నిలిచేది.
4. పెరటిలో <u>మొలిచేది</u> అరటి చెట్టు.

### ఈ. కాలాలను గుర్తించండి.

1. ఉగాది పచ్చడిలో వేపపూవు వేశారు.
2. పంచాంగ శ్రవణం సాయంత్రం జరుగబోతుంది.
3. గుమ్మాలకు తోరణాలు కడుతున్నారు.

★★★



Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in


# 9 దీపావళి

**నేపథ్యం:**
భారతదేశంలో జరుపుకునే వివిధ పండుగలను గురించి తరగతిలో చర్చించండి. జాతీయ సమైక్యత విశిష్టతను తెలుసుకోండి. ఈ పాఠంలో దీపావళి పండుగను గురించి తెలుసుకొందాం.

మన భారతదేశము పుణ్యభూమి. ఆయా సందర్భాలనుబట్టి మనం ఎన్నో పండుగలను జరుపుకొంటాం. అట్టి పండుగలలో దీపావళి ఒకటి. తెలుగువారు దీనిని దివ్వెల పండుగ అని పిలుస్తారు.

దీపావళి అనగా దీపముల వరుస యని అర్థం. ఈ పండుగను ప్రతి ఏటా ఆశ్వయుజ బహుళ అమావాస్య నాడు జరుపుకొంటారు.

ఈ పండుగను గూర్చి మిక్కిలి ప్రచారంలోనున్న కథ నరకాసుర వధ. పూర్వం నరకుడను రాక్షసరాజు ఉండేవాడు. అతడు మిక్కిలిక్రూరుడు. దేవతలను, ఋషులను ప్రజలను బాధించేవాడు.



**దుబ్బు దుబ్బు దీపావళి! మళ్ళీ వచ్చె నాగుల చవితి.**

ఉ.సూ : విద్యార్థులచే మౌనపఠనం, ప్రకాశ పఠనం చేయించండి.



Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in

వారంతా శ్రీకృష్ణుని వద్దకు వచ్చి రక్షించమని వేడుకొన్నారు. వెంటనే శ్రీకృష్ణుడు తన భార్య సత్యభామతోసహా వెళ్ళి నరకాసురుని వధించాడు. అపుడు ప్రజలు ఆనందంతో ఉత్సవం జరుపుకొన్నారు. అదే నరక చతుర్దశిగా పిలువ బడుచున్నది. ఈనాడు పిల్లలు, పెద్దలు తెల్లవారు జాముననే లేచి తలస్నానం చేసి కొత్త బట్టలు ధరిస్తారు.

మరునాడు దీపావళి. ఈ రోజున లక్ష్మీపూజ చేస్తారు. ఈరోజు బంధువులతోను, మిత్రులతోను కలిసి సంతోషంగా గడుపుతారు ఒకరికొకరు పిండి వంటలను ఇచ్చిపుచ్చుకొంటారు. సాయంత్రం ఇండ్లను రంగవల్లులతో, దీపములతో అలంకరిస్తారు. రంగురంగుల గుమ్మటాలు కడతారు. పిల్లలు, పెద్దలు బాణసంచా కాలుస్తారు. చిచ్చుబుడ్లు, కాకరపువ్వొత్తులు, భూచక్రములు, విష్ణు చక్రములు, వెన్న ముద్దలు మొదలగు టపాకాయలు కాలుస్తారు.

మరుసటి దినము బలిప్రతిపద. ఈ రోజు పశువులను అలంకరించి, వానికి పూజ చేసి, పశువుల కాపరులను సత్కరించుట మహారాష్ట్రుల సంప్రదాయం.

ఆ తరువాతి రోజు 'యమద్వితీయ'. దీనిని మహారాష్ట్రులు 'భాఊ బీజ్' అంటారు. ఆనాడు అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్ళ ఇంటికి వెళ్ళి వారితో కలిసి భోజనము చేస్తారు. కొన్ని ప్రాంతముల వారికి ఆ దినము నుండి నూతన సంవత్సరము ప్రారంభమగును.

దీపావళి పండుగ ఆనందోత్సాహాలతో జరుపుకునే పండుగ. పర్యావరణానికి హాని కలిగించని విధంగా ఈ పండుగను జరుపుకోవాలి.

## I. వినండి–చెప్పండి.

1. భారతీయులు జరుపుకొనే కొన్ని ముఖ్య పండుగలను చెప్పండి.
2. చైత్ర శుద్ధ పాడ్యమి నాడు జరుపుకునే పండుగ ఏది ?
3. తెలుగు నెలల పేర్లు చెప్పండి.

## II. సంభాషించండి.

1. పండుగలను ఎందుకు జరుపుకుంటారు ?
2. మీ ఇంట్లో జరిపే ఒక పండుగను గూర్చి తెలియజేయండి.
3. భారతీయుల సంస్కృతి పండుగల్లో ఎలా కనిపిస్తుందో తెలియజేయండి.

## III. కొత్త పదాలు నేర్చుకుందాం

వధ = చంపుట; క్రూరుడు = దయలేనివాడు; వేడుకొనుట = ప్రార్థించుట; ఉత్సవము = పండుగ; నూతన = క్రొత్త; కీడు = చెడు; సంప్రదాయం = అనాదిగా ఆచరిస్తున్న పద్ధతులు

## IV. చదవండి–చెప్పండి–రాయండి.

### అ. సరియైన సమాధానం గుర్తించి రాయండి.

1. దీపావళిని ఇలా కూడా పిలుస్తారు.
   (అ) దీపముల వరుస
   (ఆ) దివ్వెల పండుగ
   (ఇ) లక్ష్మీపూజ
   (ఈ) యమద్వితీయ
2. శ్రీకృష్ణుని భార్య
   (అ) సత్యభామ (ఆ) జానకి
   (ఇ) లక్ష్మి (ఈ) పార్వతి
3. బలిప్రతిపద నాడు పూజించేది.
   (అ) దేవతలను (ఆ) పక్షులను
   (ఇ) ప్రకృతిని (ఈ) పశువులను

### ఆ. ఒక్కొక్క వాక్యంలో జవాబులు రాయండి.

1. దీపావళి పండుగను ఎప్పుడు జరుపుకొంటారు ?
2. నరక చతుర్దశి రోజు ప్రజలు ఏమి చేస్తారు?
3. బలిప్రతిపద నాడు మహారాష్ట్రుల సంప్రదాయమేమి ?
4. యమద్వితీయ నాడు ఏమి చేస్తారు ?



Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in

**ఇ. మూడు, నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి.**

1. నరక చతుర్దశిని గురించి రాయండి.
2. ప్రజలు దీపావళి పండుగనెట్లు జరుపుకొందురు ?

**ఈ. ఖాళీలు పూరించండి.**

1. మనం ఎన్నో ________ జరుపుకుంటాము.
2. సాయంత్రం ఇండ్లను రంగవల్లులతో ________ అలంకరిస్తారు.
3. పర్యావరణానికి ________ కలిగించని విధంగా ఈ పండుగను జరుపుకోవాలి.

**V. భాషావగాహన :**

**అ. సొంత వాక్యాల్లో ఉపయోగించండి.**

1. వేడుకొను
2. అలంకరించు
3. హాని
4. ఆనందోత్సాహాలు

**ఆ. గీతగీసిన పదాలు ఏ భాషాభాగాలో రాయండి.**

1. అతడు <u>మిక్కిలి</u> క్రూరుడు.
2. ప్రజలు <u>ఆనందంతో</u> ఉత్సవం <u>జరుపుకొన్నారు</u>.
3. పిల్లలు, <u>పెద్దలు</u> కొత్త బట్టలు <u>ధరిస్తారు</u>.

**ఇ. కాలాలు గుర్తించండి.**

1. పూర్వం నరకుడను రాక్షసరాజు ఉండేవాడు.
2. సాయంత్రం లక్ష్మీపూజ చేయబోవుచున్నారు.

**ఈ. వాక్యాంగాలను గుర్తించండి.**

1. నరకాసురుడు ప్రజలను బాధించేవాడు.
2. పిల్లలు బాణసంచా కాలుస్తారు.
3. శ్రీకృష్ణుడు నరకాసురుని సంహరించెను.

**ఉ. వాచకాలు రాయండి.**

1. శ్రీకృష్ణుడు
2. అక్క
3. పశువులు
4. సత్యభామ

**ఊ. ఉక్త లేఖనం :-**

1. సందర్భాలు
2. ప్రచారం
3. ఉత్సవం
4. వెన్నముద్దలు



**VI. సమాచారపేటిక తెరుద్దాం.**

- అంతర్జాలం (ఇంటర్ నెట్) నుండి క్రిస్మస్, ఈద్, వినాయక చవితి పండుగలను గురించి తెలిసికొని 5, 6 వాక్యాలు రాయండి.

**ఇంకొంచెం తెలుసుకుందాం!**

**యమద్వితీయ :-**
యమునానది యమ భగవానుని చెల్లెలు. వీరి గురించి ఒక కథ ప్రాచుర్యంలో ఉంది.
యమున తన అన్నను అనేక సార్లు తన ఇంటికి ఆహ్వానించింది. ఒకనాడు అతడు ఆమె ఇంటికి వెళ్ళాడు. ఆమె కుటుంబం యముని ఎంతో గౌరవించి, పూజించారు. యమున స్వయంగా భోజనం తయారుచేసి ఆతిథ్యం ఇచ్చింది. ఆతిథ్యాన్ని స్వీకరించిన యముడు ఆమెకు వరమిచ్చాడు. అందువలన ఆరోజు యమద్వితీయగా ప్రసిద్ధికెక్కింది. సోదరి, సోదరుని పూజించిన రోజు కావున దీనిని **"భ్రాతృద్వితీయ"**గా కూడా పిలుస్తారు.

**నేనివి నేర్చుకున్నా.**

- ఏ పని చేసినా పర్యావరణానికి హాని కల్గించని విధంగా చేయాలి.
- పండుగలను అందరూ కలిసి మెలిసి చేసుకోవాలి.
- అన్ని సంస్కృతులను గౌరవించాలి.

ఉ.సూ : భాషా నియమాలను తెలిసికొని నిత్యవ్యవహారంలో తప్పులు లేకుండా చక్కగా మాట్లాడేందుకు ప్రోత్సహించండి.



Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in

# 10 చీమ-పావురం

**నేపథ్యం:**
మబ్బులేమొ నీరునిచ్చు- నీరు తిరిగి మబ్బులిచ్చు...
పంటలేమొ గింజలిచ్చు- గింజలేమొ పంటలిచ్చు
ఒకరికొకరు సాయము ఇదే లోకన్యాయము......
ఇచ్చిపుచ్చుకొనుటలోనె ఉంది మహానందము-

అనువిధంగా చీమ, పావురం ఏం చేశాయో చూద్దాం!



చెరువు ఒడ్డునొక చెట్టుంది
చెట్టు మీద పావురముంది
గుట్టుగా లేత రెమ్మల్లో
కూర్చుని క్రిందకి చూసింది.


గట్టుమీదనే ఒక చీమ
గాలి షికారు చేస్తోంది
పొరపాటున అది జారిపడి
చెరువులోనికే తూలింది.

చీమ నీటిలో గిలగిలమంటూ
ఏమీ తోచక ఏడిస్తే
పావురమెంతో జాలిపడి
పచ్చని ఆకును రాల్చింది.

ఆకుమీది కా చీమపుడు
ఆరాటంతో ప్రాకింది
తన ప్రాణం నిలబడగానే
ధన్యవాదాలు చెప్పింది.



Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in



అప్పటినుంచీ ఆ చీమా
ఆ పావురమూ ఒక్కటిగా
కలసీ మెలసీ స్నేహంగా
కాలక్షేపం చేసేవి.

కొమ్మ మీద ఆ పావురము
కూర్చుని ఉన్నది ఒకరోజు
విల్లూ అమ్ములు పట్టుకుని
వేటగాడొకడు వచ్చాడు.

అమాయకంగా పావురము
ఆలోచిస్తూ ఉంటేను
వేటగాడేమొ గురిచూసి
వెయ్యబోయాడు బాణం.

వాడి ఆశపసికట్టింది
ప్రక్కనే ఉన్న చీమపుడు
కాలివేలొకటి పట్టుకుని
గట్టిగా కుట్టివేసింది.

బాణం తన గురి తప్పింది
పావురం ఎగిరిపోయింది
చీమ చూడగా చిన్నదే
చేసిన సాయం పెద్దది.

ఒకొరికొకరి సాయం – ఇదే లోక న్యాయం



Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in

## I. వినండి-సంభాషించండి.

1. మీకు ఇతరులు సహాయం చేసిన సన్నివేశాన్ని వివరించండి.
2. వలలో చిక్కిన పావురాలను ఎలుక విడిపించిన కథను చెప్పగలరా.
3. సంఘసేవ చేసిన మదర్ థెరీసా గురించి పది వాక్యాలు చెప్పండి.

## II. కొత్త పదాలు నేర్చుకుందాం.

ఆరాటం = తపన; ధన్యవాదాలు = కృతజ్ఞతలు;
అమ్ములు = బాణాలు; పసికట్టు = గ్రహించు.

## III. చదవండి-చెప్పండి-రాయండి.

### అ. సరియైన సమాధానం గుర్తించి రాయండి.

1. పావురం కూర్చుని ఉన్నది.
   (అ) ఒడ్డున (ఆ) చెరువులో
   (ఇ) రెమ్మల్లో (ఈ) ఆకుమీద
2. గట్టుమీద షికారు చేస్తున్నది.
   (అ) చీమ (ఆ) వేటగాడు
   (ఇ) పావురం (ఈ) ఆకు

### ఆ. ఒక్క వాక్యంలో సమాధానం రాయండి.

1. చీమ చెరువులోనికి ఎందుకు తూలింది ?
2. జాలిపడిన పావురం ఏం చేసింది ?
3. చీమ పావురానికి ఎందుకు ధన్యవాదాలు తెల్పింది ?
4. వేటగాడు ఏవిధంగా వచ్చాడు ?
5. పావురాన్ని చూసిన వేటగాడు ఏం చేయబోయాడు ?

### ఇ. మూడు, నాలుగు వాక్యాల్లో సమాధానాలు రాయండి.

1. పావురం ఎందుకు జాలిపడింది ?
2. చీమను పావురం ఎలా రక్షించింది ?
3. వేటగాడి బారి నుండి పావురాన్ని చీమ ఎలా కాపాడింది ?

### ఈ. ఖాళీలు పూరించండి.

1. చెరువు ________ చెట్టుంది.
2. పావురమెంతో జాలిపడి ________ ను రాల్చింది.
3. తన ప్రాణం నిలబడగానే ________ చెప్పింది.

## IV. భాషావగాహన

### అ. సొంత వాక్యాల్లో ఉపయోగించండి.

1. పొరపాటున 2. గిలగిలమంటూ
3. ఆరాటంతో 4. కాలక్షేపం
5. పసిగట్టు 6. గురితప్పు

### ఆ. గీతగీసిన పదాలు ఏ భాషాభాగాలో రాయండి.

1. <u>చీమపుడు</u> <u>ఆరాటంతో</u> ప్రాకింది.
2. <u>అమాయకంగా</u> <u>పావురము</u> ఆలోచిస్తోంది.
3. కాలివేలొకటి పట్టుకొని <u>గట్టిగా</u> కుట్టివేసింది.

### ఇ. కాలాలు గుర్తించండి.

1. చీమ షికారు చేస్తున్నది.
2. చీమ ధన్యవాదాలు చెప్పింది.
3. వేటగాడు బాణం వేయబోయాడు.

### ఈ. ఉక్తలేఖనం

1. ధన్యవాదాలు 2. కాలక్షేపం 3. బాణం



## V. గ్రంథాలయ సమయం :-

గ్రంథాలయంలోని పంచతంత్ర కథలను చదివి తరగతిలో సంభాషిద్దాం.

**నేనివి నేర్చుకున్నా.**


- ఫలితాన్ని ఆశించకుండా సహాయపడాలి.



Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in

# 11 వొంకాయంత వొజ్రం

అనంగనంగ పుల్లిగడ్డంత వూరుండేటిది. ఆ వూల్లె శింతకాయంత శిట్టోడు వుండేటోడు. ఆడొగనాడు రోడ్ మీదికెల్లిపోతుంటె తొవ్వల ఓ కాడ వొంకాయంత వొజ్రం దొర్కింది. ఆ వొజ్రాన్ని యేడ దాశిపెట్టాల్నా అని శానసేపు ఆలోచించిండు. ఆలోశించంగ ఆలోశించంగ టక్కున మునక్కాయంత ముసలమ్మ యాదికొచ్చింది. గామె కాడ దాశి పెడ్తె బద్రంగ వుంటదనుకుండు. యెంబడే ఆమెతానికివొయ్యి ఆ వొజ్రాన్ని యిచ్చిండు. ముసలమ్మ ఆల్ల యింట్లవున్న బీరకాయంత బీరువల వొజ్రాన్ని దాశిపెట్టింది. దానికి తాటికాయంత తాలమేశింది.



అది దొండకాయంత దొంగోడు గనిపెట్టిండు. యెట్లనన్న ఆ వొజ్రాన్ని యెత్కపోవాలనుకుండు. కాపు గాస్కొని గూసుండు. ఒగనాడు ముసలమ్మ యేదో పని మీద బైటికివొయ్యింది. గదే మంచి టైమనుకొని దొంగోడు యింట్లకు జొరవడ్డడు. గడ్డిపోసంత గడ్డపారతోటి తాలాన్ని పలగొట్టి బీరువల వున్న వొజ్రాన్ని యెత్కపొయ్యిండు. ముసలమ్మ యింటికొచ్చి జరిగింది జూశి లబ్బలబ్బ మొత్తుకుంది. శిట్టోనికి సంగతంత జెప్పింది.

ఆల్లిద్దరువొయ్యి పొట్లకాయంత పోలీసుకు ముచ్చటంత జెప్పిన్రు. అయిన జీడిపప్పంత జీపులవొయ్యి దొంగోన్ని వట్కొచ్చిండు. ఆన్ని జామకాయంత జేల్ల యేశి లవంగమంత లాటీతోటి గొట్టిండు. గాదెబ్బలకు తట్టుకోలేక దొంగోడు వొజ్రాన్ని యిచ్చేశిండు. పోలీసు వొజ్రాన్ని శిట్టోని శేతిలవెట్టి యిగనన్న బద్రంగ దాస్కోమ్మన్నడు. శిట్టోడు, ముసలమ్మ సంతోషంగ పోలీసుకు దండం బెట్టి యెల్లిపొయ్యిన్రు.

YE9GSB

**అ. చదవండి–చెప్పండి–రాయండి.**

1. శిట్టోడికి ఏమి దొరికింది?
2. ముసలమ్మ వజ్రాన్ని ఎక్కడ దాచింది?
3. దొంగోడు వజ్రాన్ని ఎట్లా ఎత్తుకుపోయాడు?

**ఆ. జతపరచండి:**

1. మునక్కాయంత – (అ) జీపు
2. పొట్లకాయంత – (ఆ) తాళం
3. జీడి పప్పంత – (ఇ) ముసలమ్మ
4. తాటికాయంత – (ఈ) పోలీసు




Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in

# 12 శతక పద్యాలు



**నేపథ్యం:** శతకం అంటే నూరు. నూరు లేదా అంతకన్నా ఎక్కువ సంఖ్యలోని పద్యాలు గలది శతకం. ఈ పద్యాల చివర మకుటం ఉంటుంది. ఉదా: విశ్వదాభిరామ వినురవేమ, శతకాలు ముఖ్యంగా నీతి, భక్తి, జ్ఞానం మొదలగు విషయాలను బోధిస్తాయి.





అనగ ననగ రాగ మతి శయిల్లుచునుండు
తినగ తినగ వేము తియ్యనుండు
సాధనమున పనులు సమకూరు ధరలోన
విశ్వదాభిరామ వినురవేమ.

అల్పుడెపుడు పల్కు నాడంబరము గాను
సజ్జనుండు బల్కు చల్లగాను
కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా
విశ్వదాభిరామ వినురవేమ!




మిరెపు గింజ చూడ మీద నల్లగ నుండు
కొరికి చూడ నోరు చురుకు మనును
సజ్జనులగు వారి సారమిట్లుండురా
విశ్వదాభిరామ వినురవేమ.

అనువుగానిచోట నధికుల మనరాదు
కొంచెముండుటెల్ల గొదువ కాదు
కొండ యద్దమందు గొంచెమై యుండదా
విశ్వదాభిరామ వినురవేమ.




పెద్దల మాట చద్ది మూట



Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in

## కొత్త పదాలు నేర్చుకుందాం.

1. అనగ నగన రాగము = పాడగాపాడగా రాగము; అతిశయిల్లుచునుండు = వృద్ధిపొందుచు నుండును; తినగ తినగ = తరచుగా తినుచుండిన; వేము = వేప చిగురు; తియ్యగ నుండు = మధురముగా వుండును, సాధనమున = అభ్యాసము చేయుట వలన; సమకూరు = లభించును; ధరలోన = భూమి మీద.

   భావం: పాటను సాధన చేయగా చేయగా మధురముగా మారును. తినగా తినగా వేప కూడా తియ్యగా ఉండును. ఏపని అయినా సాధన చేయుటవలన సమకూరును.

2. అల్పుడు = సామాన్యుడు; సజ్జనుడు = మంచివాడు; కనకము = బంగారము

   భావం: సామాన్యుడు ఎప్పుడూ ఆడంబరంగా గొప్పలు చెబుతాడు. సజ్జనుడు మాత్రం చక్కగా హాయిని కలిగించేటట్లుగా మాట్లాడుతూ ఉంటాడు. కంచు మోగినంత పెద్దగా బంగారం మోగదు కదా.

3. చూడ = చూచుటకు; చురుకు మనును = భగ్గుమని మంట పుట్టును; సారము = గొప్పదనము.

   భావం: మిరియపుగింజ పైకి నల్లగా కనిపించినను కొరికినచో మంట పుట్టించును. అట్లే సజ్జనులు కఠినముగా మాట్లాడినను ఇతరులకు దానివల్ల మేలే కలుగును.

4. అనువుకానిచోట = తగని చోటున; అధికులము = ఘనులము; కొదువ కాదు = తక్కువ కాదు.

   భావం: ప్రతికూలముగా ఉన్నచోటున నేను గొప్పవాడినని గొప్పలు పలుకరాదు. దాని వలన అవమానము, అపనిందలు కలుగును. ఒదిగి ఉండుటే మంచిది. దాని వలన గొప్పదనము తగ్గదు. కొండ కూడా అద్దములో కొంచెంగా కనిపిస్తుంది కదా !

## I. వినండి-చెప్పండి.

1 మీకు తెలిసిన సుమతీ శతక పద్యాలను రెండింటిని తెలిపి, భావాన్ని చెప్పండి.

2. నీవు కష్టపడి సాధించిన ఏదేని ఒక మంచి కార్యాన్ని గురించి తెలియజేయి.

## II. సంభాషించండి.

1. ఆరు రుచులు ఏవి ? ఆయా రుచులను కలిగిన పండ్ల పేర్లను తెలపండి.
2. సచ్చరిత్ర కలిగిన కొందరి పేర్లను తెలపండి. వారు ఇతరులకు చేసిన సాయాన్ని గురించి వివరించండి.

## III. చదవండి-చెప్పండి-రాయండి.

### అ. సరియైన సమాధానాన్ని గుర్తించి రాయండి.

1. అనగ నగన అతిశయిల్లేది.

   (అ) రాగం (ఆ) ధనం

   (ఇ) ప్రాణం (ఈ) దుఃఖం

2. సజ్జనుడు ఇలా పలుకుతాడు.

   (అ) వాడిగా (ఆ) చల్లగా

   (ఇ) ఆడంబరంగా (ఈ) గర్వంగా



Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in

3. కొండ చిన్నదిగా కనిపించేది ....

(అ) నీటిలో (ఆ) నీడలో

(ఇ) అద్దంలో (ఈ) చిత్రంలో

**ఆ. ఒక్క వాక్యంలో సమాధానం రాయండి.**

1. భూమిపై పనులు ఏవిధంగా సాధించవచ్చును ?
2. అల్పుడు ఎలా పలుకుతాడు ?
3. మిరియపుగింజ ఏవిధంగా నుండును ?
4. ఎచ్చట అధికుల మనరాదు ?

**ఇ. మూడు, నాలుగు వాక్యాల్లో సమాధానాలు రాయండి.**

1. ప్రయత్నము చేత పనులను సాధింపగలమని ఎట్లు చెప్పగలవు ?
2. సజ్జనుల గుణ మెట్టిది ?
3. అణగి మణగి వుండుట అవసరమని కవి ఎట్లు తెలిపెను ?

**ఈ. ఖాళీలు పూరించండి.**

1. తినగ తినగ ________ తియ్యనుండు.
2. కంచు మ్రోగునట్లు ________ మ్రోగునా.
3. ________ వారి సారమిట్లుండురా !
4. కొంచెముండుటెల్ల ________ కాదు.

## IV. భాషావగాహన

**అ. సొంత వాక్యాల్లో ఉపయోగించండి.**

1. సమకూరు 2) చురుకుమను
3) సారము 4) ఆడంబరము

**ఆ. గీతగీసిన పదాలు ఏ భాషాభాగాలో రాయండి.**

1. తినగ తినగ <u>వేము</u> తియ్య నుండు.
2. మిరెపుగింజ చూడ మీద <u>నల్లగా</u> నుండు.
3. <u>కొండ</u> యద్దమందు గొంచెమై యుండదా?

**ఇ. అనులేఖనం చేయండి.**

1. అనగ నన రాగ మతిశయిల్లుచునుండు.
2. కొండ అద్దమందు కొంచెమై యుండదా ?

## V. సృజనాత్మకత.

**శతకములను రచించిన వారి పేర్లను వారు రాసిన ఒక్కొక్క పద్యమును సేకరించి దాని భావమును మీ సొంతవాక్యాల్లో రాయండి.**

| కవి | పద్యము | భావము |
|---|---|---|
| | | |
| | | |

ఉ.సూ : అపరిచిత పదాలను, వాక్యాలను ఉక్తలేఖనం చేయించండి.



Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in



# 13 అరటిపండేం తక్కువ?



**నేపథ్యం:**
- కొమ్మలు లేని పండ్ల చెట్ల పేర్లు చెప్పండి.
- గింజలు నాటకుండా పెరిగే పండ్ల చెట్లేవి ?
- ఏయే పండ్లలో ఏమేమి విటమిన్లు లభిస్తాయి ?



మాస్టారు : "పిల్లలూ ! ఆరోగ్యానికి ఆపిల్ పండు మంచిదా ? అరటి పండు మంచిదా?"

పిల్లలు : "ఆపిల్ పండు ! ఆపిల్ పండు !"

పిల్లలు : "అరటి పండు."

మాస్టారు : ముందు అరటి పండు జట్టువాళ్ళను అడుగుతాను.
అరటి పండు ఎందుకు మంచిది ?"
(అరటి పండు జట్టు గట్టిగా సమాధానం చెప్పలేక పోయారు.)

మాస్టారు : "మరి ఆపిల్ పండు ఎందుకు మంచిది ?"

రాజు : "ఆపిల్ పండు తింటే పిల్లలు ఆపిల్ పండు లాగా ఎర్రగా, బొద్దుగా తయారవుతారు."

చక్రి : "ఆపిల్ పండులో బోలెడన్ని విటమిన్లుంటాయి."

మాస్టారు : "ఇవన్నీ మీకు ఎవరు చెప్పారు ?"

స్వాతి : "ఆపిల్ పండును చూస్తేనే తెలుస్తుంది మాస్టారు !"

మాస్టారు : "ఆపిల్ పండ్లు, అరటి పండ్లను గురించి పోషకాహార నిపుణులు ఏమన్నారో తెలుసా? ఒక 100 గ్రాముల బరువు తూగే అరటి పండులో ఎంత పిండి పదార్థం, ఎంత ఎ విటమిన్, సి విటమిన్, డి విటమిన్, అలాగే ఇతర విటమిన్లు ఉన్నాయో, అంతే పరిమాణము పిండి పదార్థం, విటమిన్లు 100 గ్రాముల ఆపిల్ ముక్కలో కూడా ఉన్నాయి. అందుకని పోషక విలువలలో అరటి కంటే ఆపిల్ ఎక్కువేంకాదు. అరటి పండు వలన మరో లాభం ఉంది. అది ఏమిటి? చెప్పుకోండి. చూద్దాం.



Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in

సుబ్బారావు : "నేను చెబుతాను మాస్టారు."

మాస్టారు : "ఊ ! చెప్పు"

సుబ్బారావు : ఒక జత అరటి పండ్ల ధర 6 రూపాయలకు మించి ఉండదు.
2 అరటి పళ్ళకు సమానమైన సైజుండే ఆపిల్ వెల దాదాపు 25 రూపాయలుంటుంది.
కాబట్టి అరటి పండు చౌకగదా !

మాస్టారు : అందుకని అందరికీ అందుబాటులో ఉండేది అరటి పండే కదా!

పిల్లలు : అవును మాస్టారు ! ఆపిల్ పండు కన్నా అరటి పండేమి తక్కువ కాదు

మాస్టారు : నిజమే. కానీ మనం ఆయా ఋతువులలో లభించే అన్ని రకాల పండ్లను తినాలి.
ప్రతి పండు మన శరీర ఆరోగ్యానికి ఎన్నో రకాలుగా మేలు చేస్తుంది.

## ఆరోగ్యమే మహాభాగ్యం

### I. వినండి–చెప్పండి.

1. మీకు తెలిసిన కొన్ని పండ్ల పేర్లను తెలపండి.
2. ఏ పండ్లు ఏ కాలంలో ఎక్కువగా వస్తాయో చెప్పండి.
3. పండ్లను ఆహారంలో ఎక్కువగా ఉపయోగించటంవల్ల కలుగు లాభాలు.
4. విటమిన్ 'ఎ' వేటిలో ఎక్కువగా ఉంటుంది?

### II. సంభాషించండి.

1. అరటికాయలను ఎన్ని విధాలుగా ఉపయోగిస్తారో చెప్పండి.
2. అరటిచెట్టు ఎన్ని రకాలుగా ఉపయోగపడుతుంది ?
3. అరటిపండ్లలోని రకాలు చెప్పండి.

### III. కొత్త పదాలు నేర్చుకుందాం–తెలుసుకుందాం.

నిపుణులు = ఆయా విషయాలు చక్కగా తెలిసినవారు; పరిమాణం = కొలత; మిన్న = ఎక్కువ.

### IV. చదవండి–చెప్పండి–రాయండి.

#### అ. ఒక్క వాక్యంలో సమాధానం రాయండి.

1. మాస్టారు పిల్లల్ని ఏమని ప్రశ్నించారు ?
2. పిల్లలు ఏమని అరిచారు ?
3. ఆపిల్‌పండు తింటే పిల్లలు ఎలా తయారవుతారు ?

#### ఆ. మూడు, నాలుగు వాక్యాల్లో సమాధానం రాయండి.

1. అరటి, ఆపిల్ పండ్ల గురించి పోషకాహార నిపుణులు ఏం చెప్పారు?
2. అరటి ఉపయోగాలను వివరించండి.

#### ఇ. ఖాళీలను పూరించండి.

1. ఆపిల్‌పండులో బోలెడన్ని ________ ఉంటాయి.
2. ________ లలో అరటికంటే ఆపిల్ ఎక్కువేంకాదు.



Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in

**V. భాషాంశాలు.**

**అ. సొంతవాక్యాల్లో ఉపయోగించండి.**

1. నిపుణులు  2. పరిణామం
3. పోషక విలువలు  4. సమానమైన


**ఆ. గీతగీసిన పదాలు ఏ భాషాభాగాలో రాయండి.**

1. <u>అరటి పండు</u> గ్రూపు <u>గట్టిగా</u> సమాధానం చెప్పలేకపోయారు.
2. <u>నేను</u> <u>చెబుతాను</u> మాస్టారూ.


**ఇ. వాచకాలు రాయండి.**

1. మాస్టారు  2. అరటిపండు
3. రాజు  4. స్వాతి

**VI. కింది అనుసంధాన ఆకృతి/అల్లిక (వెబ్)ను పండ్లు ⬭ , వాటిలోని విటమిన్లు ◯ , అవి దొరికే కాలాల ⬡ తో పూరించండి.**




**కింది హస్త లిఖిత పరిచ్ఛేదాన్ని ప్రకాశపఠనం చేయండి. నోటు పుస్తకంలో అనులేఖనం చేయండి.**


డొక్కా సీతమ్మ గారు భవానీ శంకరం గారి కుమార్తె. ఆమె చిన్నతనము నుండి అతిథులను ఆదరించడం నేర్చుకున్నారు. రాత్రనక పగలనక విభేద భావము పాటించక ఇంటికి వచ్చిన బాటసారులకు ఆదరముతో అన్నము పెట్టెడివారు. సీతమ్మగారి అన్నదానమును జనులు పొగడుచుండిరి. ఆమె ప్రఖ్యాతిని విని ఆకాలమున మనదేశాన్ని పాలించుచున్న ఇంగ్లండు ఏడవ ఎడ్వర్డు ప్రభువు ఆమెకు ప్రశంసాపత్రము నిచ్చెను.
ఆమె 'మానవ సేవయే మాధవసేవ' అని భావించెను. నిరంతర అన్నదానము చేయుట వలన ఆమె ఆంధ్రుల అన్నపూర్ణగా నిలిచి పోయెను.

**ఉ.సూ :** విద్యార్థులు తరగతి మిత్రులతో సంభాషిస్తూ వారి వారి భావాలను, ఊహలను, ఆలోచనలను వ్యక్తపరిచే అవకాశం కల్పించండి.



Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in

# 14 భీముడు-బకాసురుడు

**గ్రంథాలయ సమయం:** బాలల బొమ్మల భారతం మొదలగు పుస్తకాలను చదవండి. తరగతిలో చర్చించండి. ఏకచక్ర పురవాసుల బాధలను భీముడు ఏవిధంగా తొలగించాడో ఈ పాఠం చదివి తెలుసుకోండి.

లాక్షాగృహదహనం నుంచి బయటపడి పాండవులు తమ తల్లి కుంతితో ఏకచక్రపురం చేరుకున్నారు. అక్కడ తమను ఎవరూ గుర్తించకుండా బ్రాహ్మణ వేషాలతో సంచరించడం మొదలు పెట్టారు.

పాండవులందరూ అలా వెళ్ళుతూ ఉండగా వారికి ఒక విశాలమైన భవనం కనిపించింది. అది చూసి కుంతి వారితో నేను ఈ ఇంటి వారిని మనకు కొన్ని దినములు ఆశ్రయమిస్తారేమో తెలుసుకుంటాను అంది. ఆమె ఆ ఇంటి ఇల్లాలితో "అమ్మా ! మేము సంచారజీవులం. పేదవారిమి. ఈ గ్రామంలో నాలుగు రోజులు వుండటానికి వచ్చాము. కాస్త ఆశ్రయమిస్తే నీమేలు మరువలేము" అంది.

ఇంటి ఇల్లాలు వారిని చూసి మీరు చాలా అలిసి, బహుదూరం నుండి వచ్చినట్లున్నారు. నాలుగు రోజులకేమి భాగ్యం. ఆ భాగంలో ఉండండి. మీకు ఏదైనా అవసరం అయితే అడగండి అని ఖాళీగా ఉన్న భాగాన్ని చూపింది. పాండవులు ఆమెకి కృతజ్ఞతలు చెప్పి ఆ ఇంటిలోకి వెళ్ళారు.

అలా భిక్షాటన చేస్తూ వారు ఆ ఇంట కాలం గడుపుతున్నారు. ఒకనాడు ఆ ఇంటి ఇల్లాలి రోదన వారి చెవిన పడింది. అప్పుడు కుంతి ఆ ఇంటి ఇల్లాలి వద్దకు వెళ్ళి మీకు వచ్చిన కష్టమేమిటి? ఎందుకు ఇలా రోదిస్తున్నారని ప్రశ్నించింది.

అప్పుడు ఆమె వెక్కివెక్కి ఏడుస్తూ ఏం చెప్పను తల్లీ ! మా కష్టాన్ని ఎవరు తీర్చగలరు? ఇక్కడ బకాసురుడను రాక్షసుడు ఉన్నాడు. అతడు చాలా క్రూరుడు. కనిపించిన వారిని పిల్లలు, ముసలి వారు అన్న జాలిలేక చంపి తినేస్తున్నాడు. మాకు తప్పించుకునే మార్గం లేక వాడితో ఒక ఒప్పందం చేసుకున్నాము. రోజుకొక ఇంటి నుండి ఒక వ్యక్తి బండెడు అన్నం, రెండు దున్నపోతులు పూన్చిన బండిపై రాక్షసుడికి ఆహారంగా వెళ్ళాలి. ఇవ్వాళ మా కుమారుడి వంతు వచ్చింది. అన్నం వండాను కానీ రాక్షసునికి ఆహారంగా నా కుమారుని పంపించాల్సి వస్తుందని విలపిస్తున్నాం అని పలికింది.

ఇదంతా విన్న కుంతి ఆమెతో అమ్మా ! మీరు





Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in

విచారించకండి. మీ కుమారునికి బదులుగా మీరు సిద్ధం చేసిన ఆహారం తీసుకొని నా కుమారుడైన భీముడు వెళ్తాడు అంది. ఆశ్రయమిచ్చామని మీ నుండి ఇంత ఉపకారాన్ని ఎలా స్వీకరించము అని ఆ ఇంటి ఇల్లాలు పలికింది. ఈ రాక్షసుని సంహరించడం నా కుమారునికి ఒక లెక్కలోనిది కాదు. అతని బలపరాక్రమాలు మీకు తెలియవు. ఈ రోజుతో ఆ రాక్షసుని ఆయువు తీరినట్లే అని చెప్పింది కుంతీదేవి.

భీముడు ఆ ఇంటి వారు సిద్ధం చేసిన బండెడు అన్నాన్ని తీసుకొని దున్నపోతుల బండిపై బయలుదేరి బకాసురుడున్న ప్రాంతానికి చేరాడు. బకాసురుని కొరకు పంపిన భోజనాన్ని తానే ఆరగించటం మొదలు పెట్టాడు.

ఎంత సేపటికీ తన ఆహారం రాకపోవటంతో బకాసురుడు అసహనంగా తిరిగాడు. కారాలు మిరియాలు నూరుతూ భీముడున్న ప్రాంతం చేరుకున్నాడు. ఆలస్యంగా రావటమేకాక నా ఆహారాన్ని తింటున్నావా? ఎంత ధైర్యం నీకు అంటూ" భీముని చంపడానికి ముందుకు వచ్చాడు. భీముని పిడికిలితో ఒక పోటు పొడిచాడు. అయినా భీముడు చలించకుండా అలాగే ఆహారం భుజిస్తూ ఉన్నాడు. బకాసురుడు పట్టరాని కోపంతో ఒక చెట్టును పెకలించి అతనిపైకి విసరివేసాడు. అప్పటికి భోజనం పూర్తి చేసిన భీముడు ఆ చెట్టును తిరిగి బకాసురుని మీదికే విసరేసాడు. అనుకోని ఈ సంఘటనకు ఆశ్చర్యచకితుడైన ఆ రాక్షసుడు భీముడి మీదకు దూకి మల్ల యుద్ధం మొదలు పెట్టాడు. భీమునకు, బకాసురునకు మధ్య భయంకరమైన పోరు జరిగింది. చివరకు భీముని ముష్టిఘాతములకు తట్టుకోలేక బకాసురుడు నేలకు ఒరిగాడు.

బకాసురుని మరణవార్త విని ఏకచక్రపురవాసులంతా సంతోషంతో భీముని చుట్టుముట్టి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. మా ఏకచక్రపురవాసులం అందరం ఇక ఏ చీకూ చింతా లేకుండా మీ పేరు చెప్పుకొని బ్రతుకుతాం అంటూ పాండవులను ఎన్నో విధాలుగా కీర్తించారు.



**చెడుపై ఎప్పటికీ మంచే గెలుస్తుంది**



Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in

## I. వినండి–చెప్పండి.

1. తెలుగువారు ఆదరించే గ్రంథాలు ఏమిటి ?
2. భాగవతంలో ఎవరి గురించి ఉంటుంది ?
3. భాగవతాన్ని తెలుగులో రచించిన కవి ఎవరు?
4. మహాభారతాన్ని తెలుగులో ఎవరు రచించారు ?

## II. సంభాషించండి.

1. మహాభారతంలో ఎవరి గురించి ఉంటుంది?
2. నీకు పాండవులలో ఎవరంటే ఇష్టం ? ఎందుకు ?
3. నువ్వు ఛోటా భీమ్ కార్టూన్ చూస్తావా ? దాని గురించి నీ స్నేహితునితో సంభాషించు.

## III. కొత్త పదాలు నేర్చుకుందాం.

సంచరించు = తిరుగు

సంచార జీవులు = అన్ని ప్రాంతాలు తిరుగుచూ పొట్ట నింపుకొనువారు

ఆశ్రయం = నీడ

బహుదూరం = చాలా దూరం

రోదన = ఏడుపు

క్రూరుడు = దయలేనివాడు

విలపించు = ఏడ్చు

సంహరించడం = చంపడం

కీర్తించు = పొగడు.

## IV. చదవండి–చెప్పండి–రాయండి.

### అ. సరియైన సమాధానాన్ని గుర్తించి రాయండి.

1. పాండవులు చేరుకున్నది ......
   (అ) ఏకశిలానగరం (ఆ) ఏకచక్రపురం
   (ఇ) హస్తినాపురం (ఈ) సింహాద్రిపురం
2. ఏకచక్రపురంలో ప్రజలను హింసించే రాక్షసుడు ........
   (అ) నరకాసురుడు (ఆ) శకటాసురుడు
   (ఇ) బకాసురుడు (ఈ) రావణాసురుడు
3. బకాసురుని చంపినవాడు
   (అ) ధర్మరాజు (ఆ) భీముడు
   (ఇ) అర్జునుడు (ఈ) నకులుడు

### ఆ. ఒక్కొక్క వాక్యంలో సమాధానం రాయండి.

1. పాండవులు ఏకచక్రపురంలో ఏ విధంగా సంచరిస్తున్నారు?
2. పాండవులు ఏ విధంగా కాలం గడుపుతున్నారు ?
3. భీమునితో బకాసురుడు ఏమన్నాడు ?
4. ఏకచక్రపురవాసులు పాండవులను ఏమని కీర్తించారు ?

### ఇ. మూడు, నాలుగు వాక్యాల్లో సమాధానం రాయండి.

1. కుంతీదేవి ఇంటి ఇల్లాలితో ఏమని పలికింది?
2. బకాసురుని గూర్చి ఇంటి ఇల్లాలు ఏమని చెప్పింది?
3. భీముడు బకాసురుని ఎట్లు సంహరించాడు?

### ఈ. ఖాళీలను పూరించండి.

1. వారికి ఒక ________ భవనం కనిపించింది.
2. ఆ ఇంటి ఇల్లాలి ________ వారి చెవిన పడింది.
3. మీ నుండి ఇంత ________ ఎలా స్వీకరించము.



Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in

**V. భాషావగాహన**

**అ. సొంతవాక్యాల్లో ఉపయోగించండి.**

1. ఆశ్రయం 2. కాలంగడుపు
3. వెక్కివెక్కి ఏడ్చు 4. ఒప్పందం చేసుకొని
5. సంహరించు 6. చుట్టుముట్టు

**ఆ. గీతగీసిన పదాలు ఏ భాషాభాగాలో రాయండి.**

1. మేము సంచార జీవులం.
2. అతడు చాలా క్రూరుడు.
3. పాండవులను ఎన్నో విధాలుగా కీర్తించారు.
4. భీముని చంపడానికి ముందుకు వచ్చాడు.

**ఇ. కాలములు గుర్తించండి.**

1. బకాసురుడు ఇక్కడ సంచరిస్తూ ఉన్నాడు.
2. మీ కుమారుని బదులు నా కుమారుడు వెళ్తాడు.
3. భీముడు చెట్టును విసిరాడు.

**VI. మేముసైతం :**

**కథను సంభాషణ రూపంలో రాసి నాటకీకరణ చేద్దాం.**

(కుంతి, పాండవులు నివాసం ఉంటున్న ఇంటిలో ఏడుపులు వినిపించాయి. అప్పుడు)

కుంతి : అమ్మా ! ఎందుకు ఏడుస్తున్నారు?

ఇల్లాలు : ఏమని చెప్పను.

..........

.........

VF24X9

ఉ.సూ : విద్యార్థులు చూచిన, వినిన సంఘటనలను, సన్నివేశాలను, పరిచిత పదాలను ఉపయోగిస్తూ వర్ణించేందుకు ప్రోత్సహించండి.

## ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు.....

ఈ పాఠ్యపుస్తకము **"జ్ఞాననిర్మితి రచనావాదము"** (constructivism)నకు అనుగుణముగా రూపొందించబడినది.

- ఏపనైనా చక్కగా నెరవేరాలంటే ఆ పనిని గురించిన అవగాహన, ఉత్సాహం పెంపొందాలి. ఆదృష్టితోనే పాఠాలను వైవిధ్యంతో కూడిన **'నేపథ్యా'**లతో ప్రారంభించడం జరిగింది.
- భాషావగాహన పెంపొందించడానికి వివిధ రకాల వ్యాకరణాంశాలు ఇవ్వడం జరిగింది.
- విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందింపజేయడానికి **'బొమ్మలు + సంఖ్యలు + పదాల'**తో కథను చెప్పడం, **పదాల అంత్యాక్షరి, గడి-నుడి** మొదలగునవి పొందుపరచడం జరిగింది.
- విద్యార్థులలో పఠనాసక్తిని పెంపొందించడానికి **"గ్రంథాలయ సమయం"** చేర్చడం జరిగింది.
- ప్రత్యక్షంగా పరిసరాలలోని వృక్ష జాలాన్ని, ఋతువుల అనుసారం వాటిలో కలిగే మార్పులను విద్యార్థులకు చూపుతూ **'చెప్పుకోండి చూద్దాం!', 'నెలలు-ఋతువులు'** మొదలగు పాఠాల అధ్యయన-అధ్యాపనలు జరుపుట ప్రతిభావంతంగా ఉంటుంది.

★ బోధనాధ్యయనాల సందర్భంగా వీటన్నింటిని అనుసరిస్తూ, విద్యార్థులందరూ పాల్గొంటూ కృత్యాధార పద్ధతిలో అధ్యయనాన్ని గావించేలా చూడాలి.



Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in

## భాషావిషయ అధ్యయన ఫలితాలు- ఆరవ తరగతి (తెలుగు-సంయుక్త భాష)

### అధ్యయన-అధ్యాపన ప్రక్రియ

- విద్యార్థులందరికి (భిన్న రూపాలలో సమర్థులైన పిల్లలతో సహా) వ్యక్తిగత, సామూహిక రూపంలో అవకాశం, ప్రోత్సాహం ఇవ్వాలి.
- తమ భాషలో మాట్లాడుటకు, చర్చించుటకు అవకాశం కల్పించాలి.
- ప్రయోగించే భాషలోని సూక్ష్మభేదాలపై చర్చించుటకు అవకాశం కల్పించాలి.
- క్రియాత్మకంగా మరియు జాగ్రత్తగా ఉండుటకు తయారు చేయబడే సాహిత్యం (ఉదా: వార్తాపత్రికలు, పత్రికలు, సినిమాలు, ఆడియో-వీడియో సాహిత్యాలు మొదలగునవి) చూచుటకు, వినుటకు, రాయుటకు మరియు చర్చించుటకు అవకాశం కల్పించాలి.
- సమూహంలో పని చేయునపుడు మరియు ఒకరితోనొకరు పనుల గురించి చర్చించుటకు, అభిప్రాయాన్ని వ్యక్తపరచుటకు, గ్రహించుటకు, ప్రశ్నలు అడుగుటకు స్వేచ్ఛనివ్వాలి.
- తెలుగుతోబాటు తమ భాషలోని సాహిత్యాన్ని చదువుటకు, రాయుటకు అవకాశం మరియు వాటిపై చర్చించుటకు స్వేచ్ఛనివ్వాలి.
- తమ కుటుంబం మరియు సమాజంలో సంబంధం కలిగిన వివిధ సాహిత్యాలను చదువుటకు మరియు వాటిని గురించి చర్చించుటకు అవకాశం కల్పించాలి.
- తమ భాషను చదువునపుడు రాతపనికి సంబంధించిన పదకేళి, గడినుడిలను బాగా ఏర్పాటు చేయండి.
- తెలుగు భాషలోని సందర్భాలననుసరించి భాషను విశ్లేషణ (వ్యాకరణం, వాక్యరచన, విరామచిహ్నాలు మొదలగునవి) చేయుటకు అవకాశం కల్పించాలి.
- ఊహాశక్తి మరియు సృజనాత్మకత అభివృద్ధిపరచు కృత్యాలు, ఉదా.: అభినయము, మూకాభినయము, కవితలు, పాఠాలు, సృజనాత్మక లేఖనం, వివిధ పరిస్థితులలోని సంభాషణ మొదలగునవి ఏర్పాటు చేయాలి మరియు వాటి తయారీకి సంబంధించిన లిఖిత సాహిత్యం మరియు నివేదిక లేఖనం చేయు అవకాశం కల్పించాలి.
- నిఘంటువును ఉపయోగించుటకు ప్రోత్సహించాలి.
- సాంస్కృతిక కార్యక్రమాల సందర్భంలో పాడే వివిధ జానపద గేయాలను సేకరించుటకు అలాగే వాటిని లయబద్ధంగా పాడి ప్రదర్శించుటకు అవకాశం కల్పించాలి.
- భాషా సమృద్ధి కొరకు బాలసాహిత్యంతోపాటు ఇతర సాహిత్యాలను సేకరించుటకు, ప్రదర్శించుటకు అవకాశం కల్పించాలి.
- పరిపాఠ్ మరియు ఇతర కార్యక్రమాల ద్వారా సూక్తులు, వివిధ విషయాలను సేకరించి, పొందుపరచి ప్రదర్శించుటకు అవకాశం కల్పించాలి.
- పరిసరాలలోని వివిధ స్థలాలు, తారసపడే వివిధ వ్యక్తుల గురించి తమ అభిప్రాయాలను వెల్లడించుటకు అవకాశం కల్పించాలి.

### అధ్యయన ఫలితాలు

06.LN.01 చూసిన మరియు విన్న సంఘటనల (ఉదా: స్థానిక, సామాజిక సంఘటనలు, కార్యక్రమాలు) గురించి తడబడకుండా చెబుతారు. ప్రశ్నిస్తారు. అభిప్రాయాలు వెలిబుచ్చుతారు.

06.LN.02 చూసిన, విన్న సంఘటనలు/కథలు/అంశాలు మొదలగు వాటిని తమ భాషలో కథనం చేస్తారు. రాస్తారు.

06.LN.03 రేడియో, దూరదర్శిని, వార్తాపత్రికలు, ఇంటర్నెట్ మొదలగు వాటి ద్వారా చూసినవి, విన్న సంఘటనలు తమ మాటలలో తెలుపుతారు. అదే విధంగా వాటిని ఉపయోగించి అధిక సమాచారాన్ని పొందుతారు.

06.LN.04 ఇతరులు చెప్పిన మరియు స్వఅనుభవాలను ఆవశ్యకతానుసారం వ్రాస్తారు, చెప్పుతారు. ఉదా: బస్టాండు, రైల్వే స్టేషన్ మొదలగునవి.

06.LN.05 వివిధ విషయాల కొరకు, వివిధ ఉద్దేశాల కొరకు విరామచిహ్నాలను యోగ్యంగా ఉపయోగించి వ్రాస్తారు.

06.LN.06 వివిధ సందర్భాలలో, వివిధ ఉద్దేశానుసారం వ్రాయునపుడు పదాలు, వాక్యాలు, సామెతలు, జాతీయాలు ఉపయోగిస్తారు.

06.LN.07 పాఠ్య విషయాలు (పాఠం, గేయం, వినోదం, పాటలు మొదలగునవి) శ్రద్ధగా విని వాటి ఆనందాన్ని గ్రహిస్తారు. వాటి లేపులను శ్రద్ధగా వింటారు.

06.LN.08 గేయాలు, పాటలు అభినయయుక్తంగా మరియు ఆరోహ, అవరోహణయుక్తంగా ఆనందదాయక పద్ధతిలో పాడుతారు.

06.LN.09 వార్తాపత్రికలు, మాసపత్రికలు మరియు పుస్తకాలలోని బాలసాహిత్యాన్ని అర్థవంతంగా చదివి ఆస్వాదిస్తారు. సంగ్రహం చేస్తారు.

06.LN.10 సార్వజనిక ప్రదేశాలలోని సూచనలను అర్థవంతంగా చదువుతారు.

06.LN.11 ఇల్లు, పరిసరాలలో జరిగే అనౌపచారిక సంభాషణ అర్థవంతంగా వింటారు.

06.LN.12 పెద్దల సంభాషణలో, మిత్రులతో జట్టుపనిలో భాగస్వామియై తమ అభిప్రాయాలను స్పష్టంగా అమర్చుతారు.

06.LN.13 ఇచ్చిన పదాలు, పదసమూహాలు, సామెతలు, జాతీయాలు నిత్యజీవనంలో ఉపయోగిస్తారు. సంగ్రహిస్తారు.

06.LN.14 తగినవేగంతో అర్థవంత ప్రకాశపఠనం, మౌనపఠనం చేస్తారు.

06.LN.15 జోక్‌లను చదివి ఆనందపడతారు.

06.LN.16 లేఖనం చేయునపుడు రెండు పదాల మధ్య తగిన దూరాన్ని పాటిస్తారు.

06.LN.17 సూక్తులు, సందేశాలు, కథలు పరిపాఠ్‌లో ప్రదర్శిస్తారు.

06.LN.18 వ్యాకరణ అంశాలను తెలుసుకొంటారు. మరియు వాటిని చక్కగాఉపయోగిస్తారు. ఉదా.: నామవాచకం, సర్వనామం, విశేషణం, క్రియ, లింగము, వచనము, శుద్ధ లేఖన నియమము.


06.LN.19 నిఘంటువును అకారాదిక్రమంలో చూస్తారు.

Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in



































- पाठ्यपुस्तक मंडळाची वैशिष्ट्यपूर्ण पाठ्येत्तर प्रकाशने.
- नामवंत लेखक, कवी, विचारवंत यांच्या साहित्याचा समावेश.
- शालेय स्तरावर पूरक वाचनासाठी उपयुक्त.

पुस्तक मागणीसाठी www.ebalbharati.in, www.balbharati.in संकेत स्थळावर भेट द्या.

***साहित्य पाठ्यपुस्तक मंडळाच्या विभागीय भांडारांमध्ये विक्रीसाठी उपलब्ध आहे.***

ebalbharati

विभागीय भांडारे संपर्क क्रमांक : पुणे - ☎ २५६५९४६५, कोल्हापूर- ☎ २४६८५७६, मुंबई (गोरेगाव) - ☎ २८७७१८४२, पनवेल - ☎ २७४६२६४६५, नाशिक - ☎ २३९१५११, औरंगाबाद - ☎ २३३२१७१, नागपूर - ☎ २५४७७१६/२५२३०७८, लातूर - ☎ २२०९३०, अमरावती - ☎ २५३०९६५

Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in



మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు
పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె - 411 004.

तेलुगु सरळ भारती इयत्ता ६ वी

₹ 27.00

Get More Learning Materials Here : CLICK HERE www.studentbro.in